teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 142 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 17 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులకు మోక్షం

### కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు భేటీ లో కీలక నిర్ణయం

### నిబంధనలపై త్వరలో నిర్ణయం



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులను వేర్వేరుగా జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే అర్హుల ఎంపికకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తాజాగా సోమవారం సచివాలయం వేదికగా కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయం

మిగతా 2 లో



## రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో రాజీవ్ గాంధీ విగ్రహం

### సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ


హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సచివాలయ ప్రాంగణంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మ గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించిన ఘనత ఆయనకే

మిగతా 2 లో

## ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం ఫోకస్

### పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

### ఉపాధ్యాయుల సమాచారం సేకరణకు అంతర్గత ఆదేశాలు




ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో పనిచేసే ఉపాధ్యాయుల సమగ్ర సమాచారం సేకరించాలని అధికారులను ఆదేశించింది. ఏయే విద్యార్హతలున్నాయో ఆరా తీయాలంటూ జిల్లా విద్యాశాఖాధికారులకు పాఠశాలవిద్య డైరెక్టరేట్ కార్యాలయం ఇప్పటికే అంతర్గత ఆదేశాలిచ్చినట్టు తెలిసింది.

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): గుర్తింపు పొందిన అన్ని ప్రైవేట్ పాఠశాలల వివరాలను ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి అందులో పొందుపర్చాలని అధికారులు భావిస్తున్నారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, ఉన్నత విద్య బోధించే ఉపాధ్యాయుల ధ్రువీకరణ పత్రాలు కూడా పరిశీలించే అవకాశం ఉందని

మిగతా 2 లో



## ఖైరతాబాద్ "బడా" గణేష్ హుండీ ఆదాయం భారీగానే

### నేడే గంగమ్మ ఒడిలో గణనాదుడి నిమజ్జనం

### ఆఖరి రోజవడంతో "దర్శనానికి" అధిక సంఖ్యలో భక్త జనం

9 రోజుల పాటు పూజలందుకున్న ఖైరతాబాద్ మహా గణపతి నేడు గంగమ్మ ఒడికి చేరనున్నారు. అందుకోసం ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 9 గంటలకు ఖైరతాబాద్ మహా గణనాధుడికి మహా హారతి కార్యక్రమం నిర్వహించి 11.30 గంటలకు కలశం పూజ నిర్వహిస్తారు. ఆ తర్వాత రాత్రి 12 గంటల లోపు గణనాథుడిని కదిలిస్తారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఉదయం 7 గంటలకే గణేష్ శోభాయాత్ర ప్రారంభం కానుంది. అయితే ఈ 9 రోజులు గణనాథుడికి ఘనంగా పూజలు చేశారు. అంతేకాకుండా భారీ సంఖ్యలో వచ్చి భక్తులు గణేషుడిని దర్శించుకున్నారు. కేవలం నగరంలో ఉండే వారే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఏపీ నుంచి కూడా గణనాథుడిని దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులు దేవుడికి కానుకలు సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో భక్తులు

మిగతా 2 లో



## రాష్ట్రంలో మొదటి కంటైనర్ పాఠశాల

### ములుగు కలెక్టర్ దివాకర్ వినూత్న ఆలోచన

### 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవులో కంటైనర్



ములుగు జిల్లా, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బంగారుపల్లి గొత్తికోయగుంపు అటవీ ప్రాంతంలో శాశ్వత నిర్మాణాలకు అటవీ శాఖ అనుమతించకపోవడంతో, ఈ

మిగతా 2 లో

## తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం



### రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరనపై బీఆర్ఎస్ వ్యతిరేకత

### నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు


### తెలంగాణ తల్లిని అవమానపరిచారంటు కేటీర్ వాఖ్యలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ

మిగతా 2 లో

## ఖరారైన టీజీడీసీఏ ఎన్నికల షెడ్యూల్

### ఈ నెల 29న ఎన్నికలు నిర్వహినకు హైకోర్టు ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ వైద్యుల కేంద్ర సంఘం (టీజీడీసీఏ) ఎన్నికల షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 29న టీజీడీసీఏ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి విజయసేన్ రెడ్డి ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. కాగా, 2010లో ఏర్పాటైన తెలంగాణ

మిగతా 2 లో




## 109 ట్రామాకేర్ సెంటర్లకు అధికారులు ప్రతిపాదనలు

### జిల్లాకో డీ అడిక్షన్ సెంటర్.. డయాగ్నస్టిక్ హబ్స్

### రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి రోడ్ మ్యాప్

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి అధికారులు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. ఆరోగ్య రంగంలో వచ్చిన టెక్నాలజీ, మారుతున్న పరిస్థితులు, రోగాలు, చికిత్సలకు అనుగుణంగా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులు, చేపట్టాల్సిన

మిగతా 2 లో

## గణేష్ నిమజ్జన సందర్బంగా టీజీఎస్ఆర్టీసీ ట్విట్టర్ ట్వీట్

### ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): టీజీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈరోజు గణేశ్ నిమజ్జనోత్సవం, శోభాయాత్ర నేపథ్యంలో టీజీఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. దాదాపు రెండు రోజుల పాటు జరిగే శోభాయాత్రలకు సోమవారానికే పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో నగరవాసులకు ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ఈరోజు శోభాయాత్రల సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి

మిగతా 2 లో



## తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుంది

### సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ

2

## మరోసారి తెరపైకి ఒకే దేశం ఒకే ఎన్నికపై చర్చ

### ఈ ప్రభుత్వంలోనే ఈ విధానం అమల్లోకి రానోందా..?

### ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. ఓటర్లకు స్థానిక సమస్యలు




.. వివరాలు 2లో



## సోలార్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలి

### హైదరాబాద్‌లో అన్ని అవకాశాలు కల్పిస్తాం

### గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేసే రాష్ట్రంగా ఎదుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఆయన గుజరాత్ రాజధాని గాంధీనగర్ లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్

మిగతా 2 లో

## ఖైరతాబాద్ “బడా” గణేష్ హుండీ ఆదాయం భారీగానే

**మొదటి పేజీ తరువాయి**

ఈసారి ఖైరతాబాద్ గణేషుడి హుండీ ఆదాయం భారీగా పెరిగింది. రూ. 70 లక్షలు కానుకల ద్వారా హుండీ ఆదాయం వచ్చినట్లు గణేష్ ఉత్సవ కమిటీ తెలిపింది. అలాగే హోర్డింగులు, ఇతర సంస్థల ప్రకటన రూపంలో మరో రూ. 40 లక్షలు సమకూరినట్టు సమాచారం అంతేకాకుండా ఆన్లైన్ ద్వారా, గణపతి చెంతన ఏర్పాటు చేసిన స్కానర్ల (గూగుల్ పే) ద్వారా కూడా కొంత విరాళాలు వచ్చాయి. వాటిని లెక్కించాల్సి ఉంది. కాగా హుండీ లెక్కింపును సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగనుంది. ఖైరతాబాద్‌లో గణపతి ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి మొట్టమొదటిసారి హుండీ లెక్కింపు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరగడం విశేషం. మరోవైపు బడా గణేష్‌ను దర్శించుకునేందుకు చివరి రోజు కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తున్నారు. దీంతో వెల్డింగ్, కర్ర తొలగింపు పనులకు ఆటంకం కలుగుతుంది. భక్తులను రోప్ సహాయంతో ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద నుంచి పంపించేస్తున్నారు పోలీసులు. మరోవైపు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ కొనసాగుతుంది.

## రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో రాజీవ్ గాంధీ విగ్రహం

**మొదటి పేజీ తరువాయి**

దక్కుతుందన్నారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇవ్వడమే కాకుండా ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ రేవంత్ రెడ్డి కొనియాడారు. త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యత తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా?అని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం తీసుకురావడం వల్లే ఇప్పుడు మనం ప్రపంచంతో పోటీ పడగలుతున్నాం. ఆయన వల్లే కేటీఆర్ ఐటీ చదివి అమెరికా వెళ్లారు. రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా? గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా? గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు? అని సీఎం ప్రశ్నించారు.

## రాష్ట్రంలో “మొదటి” కంటైనర్ పాఠశాల

**మొదటి పేజీ తరువాయి**

తండాలోని పిల్లలు చదువుకోవడానికి కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులు నిరకరించగా ఈ క్రమంలో కలెక్టర్ దివాకర్ వినూత్నంగా ఆలోచించి కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు శ్రీకారంచుట్టారు. కలెక్టర్ నిధుల రూ.13 లక్షలతో 12 డ్యూయల్ డెస్కులతో పాటు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కూర్చోవడానికి 3 కుర్చీలు పట్టే స్థలం ఉంటుంది. ఈ కంటైనర్ 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. కాగా స్థానిక ప్రజలు, పిల్లలు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియచేశారు. అంతే కాకుండా ములుగు జిల్లా కలెక్టర్ యొక్క ఈ నిర్ణయానికి సర్వత్రా అభినందనల వెల్లువ కురిపిస్తున్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

## గణేష్ నిమజ్జన సందర్బంగా టీజీఎస్ఆర్టీసీ ట్విట్టర్ ట్వీట్

**మొదటి పేజీ తరువాయి**

ఇబ్బందులు జరగకుండా ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. ఇందులలో భాగంగానే భారీగా ప్రత్యేక బస్సులను నడపనుంది. వినాయక నిమజ్జనోత్సవం వేళ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలకు 600 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కో డిపో నుంచి గరిష్టంగా 30 నుంచి కనీసం 15 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ఈ సర్వీసులను భక్తులు వినియోగించుకొని గణేశ్ నిమజ్జనోత్సవంలో పాల్గొనాలని భక్తలకు సూచించారు. దీంతో పాటు ఏ డిపో నుంచి ఎన్ని బస్సులు ఏ ఏ రూట్లలో నడవనున్నాయో కూడా లిస్ట్ విడుదల చేశారు.

## చరిత్రను తుడిచేసే ప్రయత్నంలో భాగస్వామిని కాలేను

### తెలంగాణ విమోచన దినం.. హైదరాబాద్ సంస్థాన స్వాతంత్ర్యం

### ప్రజాపాలన దినోత్సవ వేడుకకు హాజరుకాను : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): చరిత్రను తుడిచేసే ప్రయత్నంలో తాను భాగస్వామిని కాలేను అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 17న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ‘ప్రజాపాలన దినోత్సవ’ వేడుకలకు తాను హాజరుకానని తేల్చి చెప్పారు. తనను ఆహ్వానించినందుకు థ్యాంక్స్ చెప్తూ ఆదివారం సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ రాశారు. సెప్టెంబర్ 17న అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజుగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించాలనుకోవడం సంతోషకరం. అయితే చరిత్రను తొక్కిపెట్టి ప్రజల మనసుల్లోంచి విమోచన దినోత్సవాన్ని తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో నేను భాగస్వామిని కాలేను. ఇప్పటికైనా వాస్తవాలను అర్థం చేసుకోవాలి. సెప్టెంబర్ 17ను ‘తెలంగాణ విమోచనం దినోత్సవం’గా జరపాలి. నిజాం ప్రైవేట్ సైన్యం అయిన రజాకార్ల కిరాతక పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్యం పొందేందుకు ఏండ్ల తరబడి పోరాడింది. రజాకార్ల హింసకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ గడ్డపై పుట్టిన బిడ్డగా రేవంత్ కు చరిత్ర అంతా తెలుసు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వీరోచిత పోరాటం నిస్వార్థ త్యాగం.. బలిదానం అవ్వడమే.. తెలంగాణ చరిత్ర అని తెలిపారు. అందుకే, సెప్టెంబర్ 17న వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రస్తుత తరానికి అప్పటి వారి ధైర్య, సాహసాలను తెలియజేసి జాతీయ భావన కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. వాస్తవ చరిత్ర నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నంగానే భావిస్తామన్నారు.

## వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులకు మోక్షం

**మొదటి పేజీ తరువాయి**

తీసుకున్నారు. అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు జారీ చేస్తామని పేర్కొన్నారు. నిబంధనలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వీలైనంత తొందరగా హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయానికి వచ్చారు. కాగా, ఈ సబ్ కమిటీకి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

# ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

చెప్పారు. ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయుల సదస్సులో ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూళ్లలో అర్హత లేనివారు బోధిస్తున్నట్టు చెప్పారు. దీనిపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల నుంచి వ్యతిరేకత వచ్చింది. ఈ నేపథ్యంలో వాస్తవాలు ప్రజలకు వివరించాలని సీఎం భావించినట్టు అధికారులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్)లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల డేటా ఏటా పొందుపర్చాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలల్లో తరగతుల వారీగా విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, మౌలిక వసతులు ఏమున్నాయో ఇందులో పేర్కొనాలి. విద్యాశాఖ ఇప్పటివరకూ ప్రభుత్వ స్కూళ్లలోని వివరాలనే యూడైస్‌కు సమగ్రంగా ఇస్తోంది. ప్రైవేటు స్కూళ్ల నుంచి అన్ని వివరాలు అందడం లేదని అధికారులు చెబుతున్నారు. వివరాల కోసం ఎన్ని లేఖలు రాసినా ప్రైవేట్ స్కూళ్లు స్పందించడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని సమగ్ర వివరాలు తెప్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.




## 109 ట్రామాకేర్ సెంటర్లకు అధికారులు ప్రతిపాదనలు

**మొదటి పేజీ తరువాయి**

కార్యాచరణపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. దశల వారీగా రానున్న నాలుగేండ్లలో ఏమేం చేయాలన్న పూర్తి వివరాలను నివేదికలో పొందుపర్చారు. ఇందుకోసం సుమారు రూ.5 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. ప్రభుత్వ దవాఖాన్లలో మౌలిక సదుపాయల కల్పన మొదలుకుని అత్యాధునిక పరికరాల కొనుగోలు వరకు అనేక అంశాలను ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. జీవన శైలి వ్యాధులను అరికట్టడం, రోగులకు చికిత్స ఇవ్వడంపై సర్కార్ ఫోకస్ చేసినట్టుగా తెలుస్తున్నది. డయాలసిస్, వస్క్యులర్, డ్రగ్ డీ అడిక్షన్, కేన్సర్ స్క్రీనింగ్ సెంటర్ల ఏర్పాటును ప్రతిపాదనల్లో అధికారులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. అలాగే ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ల ఏర్పాటు, మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు. డయాగ్నస్టిక్స్ సేవలను విస్తరించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందుకోసం రూ.వెయ్యి కోట్లు ఖర్చవుతాయని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. కొత్తగా 60 డయాగ్నస్టిక్ హబ్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త డయాగ్నస్టిక్ సెంటర్ల ఏర్పాటు, నిర్వహణకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. అన్ని ప్రభుత్వ టీచింగ్ హాస్పిటల్లలో ఎంఆర్ఐ మిషిన్లను కూడా అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**జిల్లాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్స్.**

రోడ్ యాక్సిడెంట్, ఇతర ఎమర్జెన్సీ సందర్భాల్లో బాధితుల ప్రాణాలు పోకుండా పకడ్బందీ ట్రామాకేర్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్టు ఇదివరకే ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు అనుగుణంగా 109 ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం మూడు దశల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. వీటి కోసం సుమారు రూ.921 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్రతి 30 కిలోమీటర్లకు ఓ ట్రామాకేర్ సెంటర్ ఉండడంతో పాటు ఎమర్జెన్సీలో రూ.లక్ష వరకు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందించనున్నారు. మరోవైపు కార్పొరేట్ హాస్పిటల్లలో అవయవ మార్పిడి చికిత్సల దందాకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తున్నది. ఇందులో భాగంగా ప్రభుత్వ దవాఖాన్లలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలను ప్రోత్సహించాలని నిర్ణయించారు. జిల్లాల్లోని టీచింగ్ హాస్పిటల్లలో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉస్మానియా, గాంధీ, ఎంజీఎం, టిమ్స్‌ల్లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు.

**ఫుడ్, డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్**

రాష్ట్రంలో ఆల్కహాల్, ఇతర మత్తు పదార్థాల బానిసల సంఖ్య లక్షల్లో ఉంది. ప్రస్తుతం ఒక్క ఎర్రగడ్డ మెంటల్ హెల్త్ ఇనిస్టిట్యూట్ మినహా రాష్ట్రంలో మరెక్కడా డీ అడిక్షన్ సెంటర్లు లేవు. ఈ నేపథ్యంలో జిల్లాకో డీ అడిక్షన్ సెంటర్ ఉండాలని ప్రభుత్వ భావిస్తున్నది. దాదాపు రూ.350 కోట్లతో సుమారు వెయ్యి బెడ్ల కెపాసిటీతో 35 డీఅడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటితో పాటు కొత్తగా 18 డయాలసిస్ సెంటర్లు, 35 వస్క్యులర్ సెంటర్లు, 10 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్, 10 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ దవాఖాన్లలో వుమెన్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించారు. ఇలా మెంత్తం ప్రజారోగ్య వ్యవస్థ స్వరూపాన్ని మార్చి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భావిస్తున్నారు. దశలవారీగా వీటికోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్‌హెచ్ఎం కింద నిధులు కోరాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికారులు చెబుతున్నారు.

## సోలార్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలి

**మొదటి పేజీ తరువాయి**

సెంటర్ లో నిర్వహించిన గ్రీన్ పవర్ ఎనర్జీ పెట్టుబడిదారుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహిక పెట్టుబడిదారులు ముందుకు రావాలని, హైదరాబాద్ లో అన్ని అవకాలనూ కల్పిస్తామని వివరించారు. గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సమగ్ర ఇంధన విధానాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పెరుగుతున్న ఇంధన అవసరాలను సమతుల్యం చేయడం స్థిరత్వానికి ఒక నిబద్ధతగా తెలిపారు. తెలంగాణలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. సమావేశంలో ప్రధాని మోదీతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, గోవా, రాజస్థాన్ ముఖ్యమంత్రిల తో పాటు కేంద్ర గ్రీన్ పవర్ మంత్రి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల చైర్మన్ %a% మేనేజింగ్ డైరెక్టర్లు ముషారఫ్, వరుణ్ రెడ్డి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరారైన టీజీడీసీఏ ఎన్నికల షెడ్యూల్

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ వైద్యుల సంఘం జూలై 31 2012న జారీ చేయబడిన 411 జీవో ప్రకారం గుర్తింపు పొందింది. 2014 వరకు ఈ సంఘానికి ఎన్నికలు జరిగాయి. అయితే, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘంలో విభేదాలు తలెత్తి రెండు వర్గాలుగా విడిపోయింది. అప్పటి నుండి ఎన్నికలు నిలిచిపోగా ఈ వివాదం కోర్టుకెక్కింది. ఈ ఇష్యూపై విచారణ చేపట్టిన హైకోర్టు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గుర్తింపు ఎన్నికల షెడ్యూల్‌ను ఫిక్స్ చేసింది. దీని ప్రకారం సోమవారం ఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుండగా సెప్టెంబర్ 16-19 తేదీల్లో నామినేషన్లు స్వీకరించనున్నారు. 20వ తేదీన నామినేషన్ల స్క్రూటీని, 21న నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. అనంతరం సెప్టెంబర్ 29న ఓల్డ్ స్టూడెంట్స్ గెస్ట్ హౌస్, ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది. జీఎం మొహియుద్దీన్, ప్రశాంత్‌లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా హైకోర్టు నియమించింది.

## మరోసారి తెరపైకి ఒకే దేశం - ఒకే ఎన్నికపై చర్చ



న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఒకే దేశం - ఒకే ఎన్నిక విధానంపై గత కొంత కాలంగా దేశంలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. తాజాగా ఈ అంశం మరోసారి తెరమీదికి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే ఈ విధానం తప్పకుండా అమల్లోకి వస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ తన ప్రసంగంలో ఇదే విషయాన్ని నొక్కిచెప్పినట్ల సంబంధిత అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక ఇప్పటికే ఒకే దేశం - ఒకే ఎన్నిక విధానం అమలు చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షత ఓ కమిటీ కూడా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ ప్యానెల్ మొదటి దశగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేసింది. వాటీ తర్వాత సుమారు వంద రోజుల వ్యవధితో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంది. ఈ కమిటీ తర్వలోనే లా కమిషన్‌కు కూడా సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఏకకాలంలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలను 2029లో నిర్వహించాలని ఇటువంటి పరిస్థితిలో ఒకవేళ హంగ్ ప్రభుత్వం ఏర్పడితే, లేదా అవిశ్వాస తీర్మానం వంటి సందర్భంలో ఏకీకృత ప్రభుత్వం కోసం ఓ ప్రత్యేకమైన నిబంధనను రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ.. ‘ఒక దేశం, ఒకే ఎన్నిక’ అవసరాన్ని నొక్కి చెప్పారు. దశలవారిగా తరచూ ఎన్నికలు నిర్వహించటం దేశ పురోగతికి అడ్డంకులు సృష్టిస్తున్నాయని తెలిపారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ ఈ అంశాన్ని ఎన్నకల మేనిఫెస్టోలో సైతం పొందుపర్చిన విషయం తెలిసిందే. అయితే ఈ విధానాన్ని దానిని అమలు చేయడానికి అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఈ విధానాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే లోక్‌సభ ఎన్నికలపై నేపథ్యంలో ఓటర్లకు స్థానిక సమస్యలను వివరించడానికి తగిన ప్రాధాన్యత ఉండదని ప్రాంతీయ పార్టీలు పేర్కొంటున్నాయి.

# తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుంది



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

### సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల “లేఖలో” వివరాలు

1. ఈ విద్యా సంవత్సరంలోనే దాదాపు 1900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయండి.
2. పదోన్నతులు పొందిన కారణంగా ఏర్పడిన ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి.
3. పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి.
4. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అటకెక్కించారు. వెంటనే పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి.
5. మార్చి నుంచి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. గొడ్డుకారంతో పిల్లలు అన్నం తినే దుస్థిని మార్చండి.
6. ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టళల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి.
7. పది నెలలుగా పెండింగ్ లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.
8. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 ( కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) ఇప్పటి వరకు అందలేదు.
9. కాలేజీ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ. 500 పాకెట్ మనీ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే చెల్లించాలి.
10. పాఠశాల వసతి గృహాల్లో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, జూన్, జులై, ఆగస్టు నెలల డైట్ చార్జీలు పెండింగ్ లో ఉండగా, కళాశాల వసతి గృహాలకు సంబంధించి గత 7 నెలల నుంచి పెండింగ్ లో ఉన్నాయి.
11. వార్డెన్లు అప్పులు తెచ్చి, బంగారాన్ని కుదువ పెట్టి విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. వెంటనే పెండింగ్ డైట్ చార్జీలను చెల్లించాలి. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు మార్కెట్ రేటుగా అనుగుణంగా పెంచాలి.
12. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫార్మ్ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే అందించాలి.
13. వసతి గృహాల్లోని కిటికీలకు దోమలు రాకుండా ఉండేందుకు జాలీలు ఏర్పాటు చేయాలి. చలికాలంలో వేడి నీళ్లతో స్నానం చేసేందుకు గాను సోలార్ పలకల గీజర్లు ఏర్పాటు చేయాలి.
14. వసతి గృహాల నిర్వహణకు ప్రతి నెల ఇచ్చే పదివేల రూపాయలు వెంటనే విడుదల చేయాలి.
15. బీసీ వసతి గృహాలలో నేటి వరకు బెడ్ షీట్స్, కార్పెట్స్ సరఫరా జరుగలేదు. స్కూల్ బ్యాగ్స్, స్వెటర్స్, మంకీ క్యాప్స్, రగ్గులు, రెండు రకాల బూట్లు ఇప్పటి వరకు అందించలేదు. వెంటనే అందించాలని కోరుతున్నాం.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా...

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ.అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది– దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి– రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫూటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఔఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఔఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలకలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

## నిమర్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**– పుష్కర ఘాటు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిచిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**





పాలకవీడు, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పాలకవీడు మండలం మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మోతిలాల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీమా నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి మహంకాళి గూడెం పుష్కర్ ఘాటు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. విగ్రహాలను వాహనాల్లో తీసుకొస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఊరేగింపును ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యొద్దన్నారు. గణేష్ కమిటీ సభ్యులు అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసు అధికారులు, సిబ్బంది శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కోరారు. కృష్ణానది వద్ద విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యశాఖ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, రెవిన్యూ సిబ్బంది, భోజన ఏర్పాట్లపై వారిని అడిగి తెలుసుకున్నారు. డెక్కన్ సిమెంట్ ద్వారా భోజనాలు అందే విధంగా యాజమాన్యంతో ఫోన్ లో మాట్లాడి సిబ్బందికి భోజనాలు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి గ్రామాల్లో జ్వరాలతో ప్రజలు తీవర ఇబ్బందులు పడుతున్నారని వారికి కావలసిన మందులు టాబ్లెట్లు అందిస్తున్న విధానాన్ని అశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో సైదారావు. ప్రేమ్ కుమార్. మాజీ సర్పంచ్ దానయ్య. సైదా.సందీప్.తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య బావ వాహిని కళాబృందం భక్తి గీతాలు





**♦ మానవుని నిత్యజీవితం లో పౌరాణిక గీతాలు ఉపయోగపడతాయి**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణం, రాఘవేంద్ర కాలనీయందు (ఆంధ్రాబ్యాంక్ ప్రక్క బజారు) గణేష్ నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకొని అన్నమయ్య భావ వాహిని కళాబృందంచె భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు ఇట్టి భక్తిసంగీతవిభావరి నందు గాయకులు కళాకారులు ఏ.వెంకటరామయ్య ముదుంబై దామోదరాచార్యులు ఏ. నాగేందర్ ఆలపించిన శ్రీతాళ్లపాక అన్నమయ్య , శ్రీరామదాసు, శ్రీ త్యాగయ్య సంకీర్తనలు భక్తి గీతాలు భక్తులను ఎంతో అలరించాయి. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు గణేష్ నవరాత్రుల మహోత్సవాల్లో మండపాల వద్ద ఇటువంటి భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడంపట్ల ఆనందంగా ఉందని, మండపాల వద్ద ఆధ్యాత్మికత సంతరించుకుంటుం దని భక్తులు తెలిపారు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జిలకర రామస్వామి చల్లా ప్రభాకర్ రెడ్డి జి సైదిరెడ్డి ఎం వెంకటరెడ్డి కోటేశ్వరరావు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం

**కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**





పాలకవీడు, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): సోమవారం నాడు సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్పాడు గ్రామంలో నీ హైస్కూల్ పై కాలనీ లో ఉన్న గజముఖ గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కొత్తూరు వెంకటేశ్వర్లు అంబటి శేషు వెచ్చాల శ్రీకాంత్ సుల్తాన్ జగదీష్ రమేష్ గుగ్గిళ్ళ సైదులు టి సైదులు కృష్ణారావు పి శ్రీను నాగేశ్వరరావు అంజి సాయి షరీఫ్ మదర్ రామకృష్ణ పెరుమాళ్ళ రమేష్ మరియు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకకు ఏర్పాట్లు పూర్తి

**■ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకలకు మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం వేడుకలు నిర్వహణ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్యను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంగలకు ఐడిఓసి కార్యాలయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

**కార్యక్రమ షెడ్యూల్**

ఉదయం 9.50 కి ఎస్పి కిరణ్ ఖరే ఐడిఓసి కార్యాలయానికి చేరుకుంటారు.

ఉదయం 9.52 కి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయానికి చేరుకుంటారు.

ఉదయం 9.55 కి ముఖ్య అతిధి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్య ఐడిఓసి కార్యాలయానికి చేరుకుంటారు.

ఉదయం 10 గంటలకు ముఖ్య అతిధి పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. తదుపరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం తెలంగాణ గీతాలాపన.

10.10 గంటలకు ముఖ్య అతిధి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

10.30 గంటలకు జాతీయ గీతాలాపన.

10.33 గంటలకు కార్యక్రమం ముగింపు.

## డప్పు ప్రదర్శనకు సతీష్ డప్పు కళా బృందం ఎంపిక



గరిడేపల్లి, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సికింద్రాబాద్ లో పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించే మహిళా డప్పు ప్రదర్శనకు గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ డప్పు కళా బృందం అమరవరపు సతీష్ బృందం ఎంపిక అయినాది. ఇందుకోసం 75మంది మహిళా డప్పు కళా బృందంతో శనివారమే అక్కడకు చేరుకున్నారు. ఆదివారం, సోమవారాలు మైదానంలో సాధన ప్రదర్శనలో పాల్గొంటామని సతీష్ అన్నారు ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు హోం శాఖ మంత్రి అమిత్ షా, బొగ్గు గనులు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరుకానున్నట్లు అధికారులు పేర్కొనట్లు తెలిపారు.

## క్యాంపు కార్యాలయంలోని మట్టి వినాయకునికి కలెక్టర్ ప్రత్యేక పూజలు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తులు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. ఎలాంటి విఘ్నాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా జరుపు కున్నారని హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు జరుగనున్న నిమజ్జన కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ లు ప్రదీప్, సంగీత్, క్యాంపు కార్యాలయ సిబ్బంది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రులు శోభాయాత్ర



**లడ్డు వేలం పాట 40,516కు దక్కించుకున్న మాజీ సర్పంచ్**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): శ్రీ కోదండ రామాలయం లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కొణతం సత్య నారాయణ రెడ్డి 40,516 రూపాయలకు లడ్డూ వేలం పాటలో దక్కించు కున్నారు. అనంతరం గణేష్ శోభయాత్ర భక్తిశ్రద్ధలతో డప్పుకు వాయిద్యా లతో కళాకారులు మహిళా కోలాటం, ఘనంగా నిర్వహించారు.

## కులగణనపై కసరత్తు షురూ..!

**మాజీ చైర్మన్లు, మెంబర్స్తో బీసీ కమిషన్ సమావేశం..**

హైదరాబాద్: కులగణనపై బీసీ కమి షన్ కసరత్తు మొదలుపెట్టింది. మాజీ చైర్మన్లు, మెంబర్స్తో కమిషన్ కొత్త చైర్మన్ నిరంజన్, సభ్యులు బాలలక్ష్మి, సురేందర్, జయప్రకాశ్ సమావేశమయ్యారు.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై చర్చించారు. ఇతర రాష్ట్రాల్లో అమలు, కోర్టు కేసులు, తీర్పులను అడిగితెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో చేసిన స్టడీ, కులగణనకు ఆయా రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలలపై తయారు చేసిన రిపోర్టులను కమి షన్ మాజీ చైర్మన్లు వివరించారు.బీసీ కమిషన్ ద్వారా కులగణన చేపట్టాలని ఇటీవల హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో. ఆ అంశంపై చర్చించారు. మీటింగ్లో బీసీ కమిషన్ మాజీ చైర్మన్లు బీఎస్ రాములు, వకులాభరణం కృష్ణ మోహన్ రావు, మాజీ సభ్యులు జూలూరీ గౌరీశంకర్, ఉపేంద్ర శుభప్రద పటేల్, ఆంజనేయ గౌడ్, కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి

### బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



గరిడేపల్లి, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఈనెల 20వ తేదీన సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, బీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు క్రిమిలేయర్ ఎత్తివేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ తో కేంద్ర స్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. గత ఎంతో కాలంగా బీసీ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేక చర్యలు చేపట్టాలని బీసీలకు ఉద్యోగాలలో రిజర్వేషన్ కావాలని అనేక సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని, ఒక బీసీ వ్యక్తి ప్రధానమంత్రిగా ఉండి కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటే గత పది సంవత్సరాలుగా మౌనంగా ఉంటున్నారని మౌనంగా ఉండటంకూడ నేరంతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు సమాజంలో ఉన్న ఎస్సీలకు మరియు ఎస్టీలకు దేశంలో ఉన్న అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రిజర్వేషన్లు మరియు ప్రత్యేక బడ్జెట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే బీసీల అభివృద్ధి కొరకు కూడా బీసీసబ్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అలాగే అన్ని రాష్ట్రాలు ఏర్పాటు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 56శాతం బీసీల పట్ల ఎందుకు పాలకులకు ఈ వివక్ష అని ఆయన ప్రశ్నించారు. పై సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న ధర్నా జయప్రదం కొరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ శ్రేణులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైతులకు రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలి

### – రైతులకు దాన్యం మద్దతు ధర ప్రకటించాలి
### – తెలంగాణ వరద, పంట నష్టం బాధితులకు ఆదుకోవాలి



నేరేడుచర్ల, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని రెండు దఫాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పాలించే సమయాన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానమైన హామీ రైతు రుణమాఫీని అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని పది ఏండ్ల పాలనలో మాఫీ చేయని కారణంగానే ఈనాడు తెలంగాణ రైతుల అప్పులు అసలుకు మూడు రెట్లు పెరిగాయనీ నేటి సంక్షోభానికి టిఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వమే ప్రధాన కారణమని రైతుల అప్పుల పట్ల మాట్లాడే కనీస హక్కు గత ప్రభుత్వ పాలకులకు లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య నేరేడుచర్లలో పత్రికా ముఖంగా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్త వరకు రాష్ట్ర ఖజానా ఖాళీయే గాక అప్పుల కుప్పచేసిన విషయం తెలిసి కూడా రుణమాఫీ పట్ల రాద్దాంతం చేయడం, ప్రజలను రెచ్చగొట్టే విధానాలకు పాల్పడడం సరైనది కాదని వారు గుర్తుచేశారు. ఇలాంటి అవకాశవాదులకు చెంపదెబ్బ లాంటి సమాధానం కావాలంటే టిఆర్ఎస్ మాఫీ చేస్తారనే ఆశతో పదేండ్ల కాలం ఎదురు చూసి అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులందరికీ కుటుంబ ప్రాతిపతికన పరిగణలోకి తీసుకోడం గాక అప్పు ఉన్న ప్రతి రైతుకు మాఫీ చేసి ఆదుకోవాలని అలాచేయని పక్షాన మాఫీ గాని రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి వరద బాధితులు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి తక్షణమే రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలి రైతులని అన్ని రకాల ఆదుకోవాలి టీడీపీ నాయకులు ఇంజమూరి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.

# నవభారత్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### ♦ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల మాజీ ఎంపిపి, జెడ్పిటిసిలు



పాలకవీడు, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం ముసివొడ్డు సింగారం గ్రామంలో నవభారత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా పదవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మండల మాజీ ఎంపిపి, జెడ్పిటిసి గోపాల్ నాయక్, బుజ్జి మోతిలాల్ నాయక్ లు విచ్చేసి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకొని స్వామివారికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ లాంభోదరుడి ఆశీస్సులు ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో విలసిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు నిమా నాయక్, ప్రేమ్ కుమార్, సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరమణ బిక్షం, ఉపసర్పంచ్ కోటయ్య,గ్రామ పెద్దలు,నవభారత్ యువజన సంఘం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### – తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్



ములుగు, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య బస్సు యాత్ర సోమవారం ములుగు పట్టణాన్ని చేరుకొని అంబేద్కర్ సెంటర్లో ఉద్యమకారుల చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాటు ఉద్యకారులను పట్టించుకున్న పాపాన పోలేదని అందుకే ఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని అన్నారు. ఉద్యమకారుల అండతోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్, గుర్తింపు కార్డులు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 27 హైదరాబాద్ లో ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మురారి భిక్షపతి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, అబ్బా గోపాలరెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, రెండ్లా సంతోష్, దగ్గు ప్రభాకర్ రావు, కూరెళ్ళ రామాచారి, ఓదెలు గడ్డమీది భాస్కర్, ఏడుకొండలు, మెట్టు మల్లయ్య, నర్రా భద్రయ్య, ధర్షణాల సంజీవ, వెంకన్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలి

### గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్



గరిడేపల్లి, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఊర బావి వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ వినాయక చవితి అని, వినాయకుని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. అన్ని దానాల్లో అన్నదానం మహా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు రామ్ రెడ్డి, మిల్లు రామచంద్ర రావు, కొప్పుల శ్రీనివాసరెడ్డి, కుసుమ సర్వారెడ్డి, కుందూరు వెంకటమ్మ, కొప్పుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్



ములుగు జిల్లా, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సెప్టెంబర్ 17 తేదీ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహొత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్17 వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలు–2024 సందర్భంగా జరగనున్న కార్యక్రమాల వివరాలు ఉదయం 9.45 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు. ఉదయం 9.50 నిమిషాలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ చేరుకుంటారు. ఉదయం 9.55 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు. ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 10.10 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం10.15 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఈ వేడుకలకు అధికారులు, ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

# చెరువు సర్వసభ్య సమావేశానికి హాజరవ్వాలి

### ♦ మత్స్యకారులమైన మనమే చేప సంపదను పెంచుకోవాలి
### ♦ ఇంజమూరి వెంకటయ్య



నేరేడుచర్ల, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం పెంచికల దిన్నె చెరువు సొసైటీ సభ్యులు అందరు ఈ నెల 18 న జరిగే సమావేశానికి హాజరు కావాలని ఇంజమూరి వెంకటయ్య సభ్యులను కోరారు. సోమవారం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువు యందు చేప పిల్లలను సంఘం తరుపున పోసి పెంచాలని సభ్యుల అభిప్రాయం తెలిపారు. గత కొన్ని యేండ్ల నుండి చెరువును కాంట్రాక్టర్లకు ఇవ్వడం వలన చేపలు పట్టుకోవడమే గానీ మత్స్య శాఖకు చెల్లించాల్సిన లీజు చెల్లించక పోవడం మరియు పలువురు కాంట్రాక్టర్లు వారి మధ్య వివాదాలు రాడంతో సొసైటీ ఐక్యతను విచిన్నం చేయడం వల్ల పలురకాలుగా సంఘ సభ్యులు నష్టాలకు గురవుచున్నందున పేద మత్స్య కారులమైన మనమే చేప సంపదను పెంచుకోవాలని సభ్యులంతా ఏకాభిప్రాయానికి వచ్చినారు. ఇట్టి ఆలోచన విషయమై సమావేశానికి సొసైటీ పూర్తి స్థాయి సభ్యులందరూ హాజరై ఆమోదం తెలుపుట కొరకు 18వ తేదీ బుధవారం రోజున పెంచికల్ దిన్న ఊర చెరువు సభ్యులంతా హాజరు కావాలని తీర్మాణించినారు. ఇట్టి సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెగిన వంతెన పనుల నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం





సంగెం, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంగెం మండలం నార్లవాయి క్రాస్ రోడ్ వద్ద తెగిన తాత్కాలిక రొడ్ పనులను సోమవారం పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. నల్లబెల్లి, మొండ్రాయి గ్రామాల మధ్య గల ఆర్ బి రోడ్ పనులు జరుగుతుండగా నిర్మిస్తున్న కల్వర్టుల కోసం నార్లవాయి క్రాస్ వద్ద నిర్మించిన తాత్కాలిక రోడ్ ను గత 15 రోజుల క్రితం భారీ వర్షాలతో కొట్టుకు పోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా సమాచారం తెలుసుకొని సెప్టెంబర్ 2న ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అక్కడికి చేరుకొని సందర్శించారు. అక్కడి నుండి రాకపోకలకు ఇబ్బంది కాకుండా వెంటనే పైప్ లు వేసి తాత్కాలిక రోడ్ ను నిర్మించాలని ఆదేశించారు రాక పోకలు అంతరాయం కలగకుండా పది రోజులలోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ తో పాటు అధికారులకు ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశించారు. 15 రోజులు కావస్తున్న పనులు పూర్తి చేయకుండ నిర్లక్ష్యం వహించడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు సరిగా లేదని రేపటిలోగా అధికారులు వచ్చి పనులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని లేకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు.

# కేరళలో నిపా కలకలం.. మరోసారి మాస్క్ తప్పనిసరి..!




దేశంలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తున్నది. కేరళలో మరో కొత్త కేసు నమోదైంది. వైరస్ సోకిన 23 సంవత్సరాల వ్యక్తిగత సోమవారం మృతి చెందాడు.

ఈ క్రమంలో వైరస్‌ని అదుపులో చేసేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. మలప్పురం జిల్లాలో మరోసారి మాస్క్‌లను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు మాస్క్ నిబంధన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. అయితే, పుణేలోని వైరాలజీ నమూనాలను పంపగా.. నిఫా పాజిటివ్‌గా తేలిందని ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. మృతుడితో సన్నిహితంగా ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇక కేరళలో ఇప్పటి వరకు 2018 నుంచి ఆరు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 150 మందిని అబ్జర్వేషన్‌లో పెట్టగా.. ఇద్దరిలో జ్వరం లక్షణాలు ఉన్నట్లు సమాచారం. నిపా వెలుగు చూసిన నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు కఠిన నిబంధనలు అమలులోకి తీసుకువచ్చారు. తిరువలి పంచాయతి పరిధిలో ఉన్న నాలుగు సినిమా థియేటర్లు, విద్యాసంస్థలను మూసివేయాల్సిందిగా ఆదేశించారు. ఒకేచోట జనం గుమిగూడొద్దని అధికారులు తెలిపారు. నిపా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది. ఇది జునోటిక్ వైరస్. ఈ వైరస్‌ను తొలిసారిగా 1999లో గుర్తించారు. వైరస్ ఫ్రూట్ బ్యాట్స్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. వాటిపై వైరస్ ఎలాంటి ప్రభావం చూపదు. కానీ.. బ్యాట్స్ పండ్లను కొరికిన సమయంలో వాటిని జంతువులు తిన్న సందర్భాల్లో వైరస్ ప్రవేశిస్తుంది. జంతువుల నుంచి మనుషులకు సోకేందుకు అవకాశం ఉంటుంది.

# స్మశాన వాటిక స్థలం యథేచ్ఛగా కబ్జా

**- కబ్జాదారుడి పై చర్యలు తీసుకోవాలి**

**- 70 ఏళ్లనాటి స్థలం కబ్జా చేయడం హేయమైన చర్య**



పెద్దవంగర: స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేయడం హేయమైన చర్యని పూసలి కులస్తులు తన్నీరు గురవయ్య, మున్నూరు రామ్ నారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాల గ్రామంలో ఆక్రమణదారులు యథేచ్ఛగా కబ్జా చేసిన స్మశాన వాటిక స్థలాన్ని చూపించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు కబ్జా స్థలం వివరాలను వెల్లడించారు. గ్రామంలో పూసలి కుటుంబాలు 10 పైగా నివాసం ఉంటున్నాయని తెలిపారు. మా కులస్తులలో ఎవరూ మృతి చెందిన ఆ స్థలంలోనే గత 70 ఏళ్లు గా దహన సంస్కారాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మా పూర్వీకుల కాలం నుండి ఎవరు మృతి చెందిన ఆ స్థలంలోనే దహన సంస్కారాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన రావుల తిరుమల రెడ్డి కబ్జా చేసి, ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన పూసలి కులానికి చెందిన ఓ బాలుడు నీటి సంపులో పడి మృతిచెందాడు. దహన సంస్కారాల కోసం స్మశాన వాటికకు తీసుకెళ్లగా, లోపలికి వెళ్లకుండా చుట్టూ ముళ్లపొదలు వేసి, వరి నాటు పెట్టారని వాపోయారు. ఆ నీటిలోనే బాబు అంత్యక్రియలు చేశామని తెలిపారు. మా పూర్వీకుల సమాధులు సైతం ఆ స్థలంలోనే ఉన్నాయని, కబ్జాదారుడు సమాధుల చుట్టూ వరినాట్లు వేశారని పేర్కొన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిషోర్, మధు, పూసలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల మున్నూరు కాపు కుల సంగం 10 మందితో అడ్ హక్ కమిటీ ఏర్పాటు



ధర్మారం : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆదివారం రోజున మండల మున్నూరు కాపు సంఘం సమావేశమై మండల అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరై దిశ నిర్దేశం చేశారు. హాజరైన సభ్యుల సమక్షంలో చర్చించి గ్రామాల వారిగా సభ్యత్వ నమోదు కోసం అడ హక్ కమిటీని 10 మంది సభ్యులతో ఏర్పాటు చేసి ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి సభ్యత్వ నమోదు రుసుము 500 రూపాయలుగా నిర్ణయించారు. కమిటీ సభ్యులు బృందాలుగా గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామ కమిటీల సహకారంతో సభ్యత్వము చేయాలని, ఈనెల 25వ తేదీ లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు మండల కమిటీ ఎన్నిక కోసం ఈనెల 29న నామినేషన్లు స్వీకరించి అదే రోజు ఉపసంహారణతో పాటు అభ్యర్థులు పోటీలో ఉంటే బ్యాలెట్ ద్వారా ఈనెల 30న ఎన్నికల నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడి సమక్షంలో సమావేశానికి హాజరైన సభ్యులందరూ .అడహక్ కమిటీలు గ్రామాల్లో పర్యటించే ముందు ముందస్తు సమాచారం అందజేస్తారలి జిల్లా అధ్యక్షుడు తెలిపారు ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల స్వామి పెంచాల రాజేశ, తన్నీరు రాజేందర్, కొత్త మోహన్. రాచూరు శ్రీధర్, ఆవుల వేణు, గంధం మల్లయ్య బంగుటపు కొమురయ్య ,ఆకారి సత్యం, దీటి శ్రీనివాస్ మండలంలోని వివిధ గ్రామాల కుల సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలి

**- భక్తిశ్రద్ధలతో నిమజ్జనం వైభవంగా చేపట్టాలి**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్**

**- సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ**



సిరిసిల్ల: వినాయక మండపాల నిర్వాహకులు నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.

ఈ నెల 17న మంగళవారం వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అధికారులు సూచించిన మేరకు సౌండ్ బాక్సు పెట్టుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

**- కేంద్ర ప్రభుత్వ విధానాలను సాయుధ పోరాట స్ఫూర్తితో తిప్పికొడదాం**

**- సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి**




నిర్మల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని వక్రీకరించి, ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ విధానాలను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లలర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాడారని తెలిపారు. పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజం అరాచకాలను, తిప్పుకొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ ధీరత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులన్నారు. మతోన్మాద బీజేపీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోరాటాన్ని హిందూ ముస్లిం పంచాయితీలాగా మారుస్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని తెలిపారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు వేయడానికి ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేయాలని మోడీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్రప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణ మాఫీ చేయాలని తెలిపారు. రైతుబంధు వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ డిక్లరేషన్స్ అమలు గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి 10నెలలు అయినా పెంచడం లేదన్నారు. రాష్ట్రంలో మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. దళిత, గిరిజన మహిళలపై లైంగికదాడులు, వేధింపులు పెరుగుతున్నాయని అన్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్టోబర్ 28, 29 తేదీల్లో నిర్మల్ పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభ నిర్వహణ కోసం ప్రజలు, వ్యాపారస్థులు, పట్టణ ప్రముఖులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెన సురేష్, బి.సుజాత, జిల్లా కమిటీ సభ్యులు తొడసం శంభు, జిల్లా నాయకులు ఫసివుద్దీన్, ప్రసాద, లలిత, రాజమణి, శైలజ, నాయకులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి వేళాయే..!



మల్హర్ రావు: నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు నేడు, రేపు గంగఒడిలోకి, గణేశ్ నిమజ్జనాలకు వెళ్ళేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. నిమజ్జన ప్రాంతాలను ఇటీవల కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ నాగార్జున రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మండలంలో సుమారు రెండు వందలకు పైగా వినాయక మండపాలను ఏర్పాటు చేయగా సోమవారం వందకు పైగా విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేసుకున్నాయి. నిమజ్జనం చేసే పలు ప్రాంతాలను ఇప్పటికే అధికారులు పరిశీలించారు.

నిబంధనలు ఇవీ..

శోభాయాత్ర సందర్భంగా టపాసులు, డీజేలకు అనుమతి లేదు. ఊరేగింపు సమయంలో కండిషన్లో ఉన్న వాహనాలపైనే విగ్రహాలను తరలించాలి. చిన్నారులు, వృద్ధులు నిమజ్జన ప్రాంతాలకు వెళ్లవద్దు. ఒకవేల వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి.. పోలీసులకు సహకరించాలి. నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా ఉంచడంతో పాటు గొడవలు సృష్టించే వారి కదలికలపై పోలీసుల నిఘా ఉంటుంది. విలువైన వస్తువులు ధరించవద్దు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దు. మంచినీటి చెరువులో నిమజ్జనం చేయొద్దు. ఎవరి శోభాయాత్రలో వారే ఉండాలి. ఇతరుల శోభయాత్రలో జోక్యం చేసుకుని ఘర్షణలు పడొద్దు.

# సైంటిఫిక్ పేటెంట్ల ద్వారా దోపిడీ

**- సైన్స్ ధనవంతుల చేతిలో బానిస కావొద్దు**

**- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం**

**- మూఢ నమ్మకాలు జన జీవనానికి ప్రమాదం**

**- సైన్స్ నిరంతరం రియాల్టీని నేర్పుతుంది :ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు**

**- ముగిసిన జేవీవీ రాష్ట్ర ఐదో మహాసభలు**




సిటీ: సైంటిఫిక్ పేటెంట్ల ద్వారా దోపిడీ జరుగుతోందనీ, ఫార్మాస్యూటికల్ కంపెనీలు చాలా ఆకృత్యాలు చేస్తున్నాయని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాప్రాలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక మహాసభ రెండో రోజున జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఎదుగుతున్న భారతదేశంలో సైన్స్ టెంపర్ లేకపోతే మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాలు అధికమవుతాయని తెలిపారు. మనిషి తన విజ్ఞానాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. అనవసరపు ఖర్చులతో చేసే పండుగలపై ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలనీ, విద్యార్థుల మైండ్‌లో ఇలాంటి వాటి గురించి ఆలోచనలను తీసుకురావాలన్నారు. అందరూ సైంటిఫిక్ టెంపర్‌ను అలవాటు చేసుకోవాలని తెలిపారు. పాజిటివ్‌ను పాజిటివ్‌గా.. నెగటివ్‌ను నెగటివ్‌గా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సైంటిఫిక్ బేసిస్‌తో పెరుగుతున్న ఆకృత్యాలను ప్రశ్నించాలన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని కంపెనీలకు వచ్చే లాభాల్లో 90 శాతం.. 1 శాతం వర్గాల జేబుల్లోకి వెళ్తుందన్నారు. సైన్స్ ధనికుల చేతిలో బందీ కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ పేరుతో ప్రజలకు లాభం చేసే పనులకు ఆటంకం కలిగించొద్దనీ, ప్రజల నమ్మకాన్ని హర్ట్ చేయొద్దని సూచించారు.

# మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా..

**- పోరాడటమే సాయుధ పోరాట అమరులకు నిజమైన నివాళి**

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్**




సిటీ: మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలు కలిసి ప్రజలపై చేస్తున్న దాడులను ఎదుర్కోవాలని, వారికి వ్యతిరేకంగా పోరాడటమే సాయుధ పోరాట అమరులకు మనమిచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల సందర్భంగా సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శాలిబండ చౌరస్తా నుంచి చార్మినార్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చార్మినార్ వద్ద బహదూర్‌పురా జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో అబ్బాస్ మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని తెలిపారు. ఆనాడు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని.. బీజేపీ ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్రభాష్యాలు చెప్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన ఈ మహోన్నతమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, ఠాన్ నాయక్, షోయబుల్లాఖాన్, మగ్దూం మోహియుద్దీన్, జవ్వాద్ రజ్వీ, ఆలం ఖుందుమీరి, షౌకత్ ఉస్మాని లాంటి ఎందరో వీరులు అసువులు బాసారని గుర్తుచేశారు. వీళ్లంతా కులమతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణిచివేతకు, దోపిడీకి, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సుందరయ్యతో పాటు మగ్దూం మొహియుద్దీన్ ఉన్న విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. అలాంటప్పుడు హిందూ, ముస్లింల మధ్య పోరాటం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ప్రజలను పట్టిపీడించి వెట్టిచాకిరి చేయించుకున్న వారిలో విసునూరు రాంచంద్రారెడ్డి, జన్నారం ప్రతాపరెడ్డి లాంటి హిందువులైన జమీందారులు, జాగిర్దారులు, దొరలు, దేశ్ ముఖ్‌లు, భూస్వాములు, పటేల్, పట్వారీలే మెజారిటీగా ఉన్నారని తెలిపారు. వీరి ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఐక్యంగా సాగించిన పోరాటాన్ని మతం పేరుతో ఎలా వక్రీకరిస్తున్నారని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసిన రైతాంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలను కించపరచడమేనని అన్నారు. ప్రజలు వాస్తవ చరిత్రను తెలుసుకోవాలన్నారు. అమరులను గుర్తు చేసుకోవడం అంటే.. మతోన్మాదుల ఆగడాలకు, కార్పొరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటమే నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.విఠల్, ఎం. మీనా, పి.నాగేశ్వర్, ఎల్. కోటయ్య, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.శోభన్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, ఎం. బాలునాయక్, ఎం. శ్రావణ్ కుమార్, జంగయ్య, శశికళ, కిషన్ నాయక్, బాబర్ ఖాన్, కృష్ణ నాయక్, రామ్ కుమార్, జోన్ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్..



హైదరాబాద్ : ఖైరతాబాద్ బడా గణేష్ దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తున్నారు. రేపు శోభాయాత్ర సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చి గణేశుడిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా.. ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నాంపల్లి, బేగంబజార్, మోజం జై మార్కెట్, అబిడ్స్, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఉదయం నుండి వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. వాహనాలు నిదానంగా కదులుతున్నాయి. గణేష్ నిమజ్జనం, హాలిడే కావడంతో ఉదయాన్నే రోడ్లపైకి వచ్చారు సిటీ జనం. మరోవైపు.. మంగళ, బుధవారాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలు హుస్సేన్ సాగర్ వైపు రానుండటంతో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయనున్నారు. మరోవైపు.. గణేష్ నిమజ్జనానికి సంబంధించి మేయర్ విజయలక్ష్మి ఎన్టీవీతో మాట్లాడారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ట్యాంక్‌బండ్ తో పాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని చెరువులల్లో నిమజ్జనాలు జరగనున్నాయన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకున్నాం.. నిమజ్జనంపై తొలిసారి సీఎం రివ్యూ చేశారు.. సలహాలు సూచనలు చేశారు.. కొంత ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయి.. పోలీసులు చూసుకుంటారని మేయర్ విజయలక్ష్మి తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం కోసం జీహెచ్‌ఎంసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్‌ఎంసి సిబ్బందికి సహకరించండని తెలిపారు. పదిహేను వేల మంది జీహెచ్‌ఎంసీ సిబ్బంది నిమజ్జనం డ్యూటీల్లో పాల్గొంటున్నారు.. జీహెచ్‌ఎంసీ పరిధిలో 465 క్రేన్స్.. హుస్సేన్ సాగర్లో 38 క్రేన్స్ డిప్లై చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జీహెచ్‌ఎంసీ నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేసింది..

# బీజేపీ, బీజేఎల్పీ మధ్య విబేధాలు...

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర బీజేపీలో నిప్పుల కుంపటి మళ్లీ రాజుకుంటుంది. ఇప్పటికే కొత్త, పాత నేతల పంచాయతీ పార్టీ కార్యాలయం దాటి.. జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోతుందని టాక్ నడుస్తోంది. ఇక తాజాగా పార్టీ రాష్ట్ర నేతలకు, బీజేఎల్పీకి మధ్య మరోసారి వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకత్వం పూర్తిగా కమ్యూనికేషన్ లేకుండా పోయిందనే ప్రచారం జరుగుతోంది. రేపో మాపో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన ఉంటుందనే ప్రచారం కొనసాగుతున్న తరుణంలో ఎవరికి ఆ పదవి దక్కుతుందనే విషయంపై ఇప్పటికీ ఎవరికీ క్లారిటీ లేకపోవడం సర్వత్రా అనుమానాలకు దారి తీస్తోంది.ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రిగా, జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జిగా అదనపు బాధ్యతలు మోస్తున్నారు. అది చాలదన్నట్టు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల్లో కొంత మంది నేతలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ.. వారితోనే అన్నీ చేయిస్తున్నారన్న విమర్శలు కిషన్‌రెడ్డిపై వెల్లువెత్తుతున్నాయి. అధ్యక్ష పదవి ఎట్టి పరిస్థితుల్లో వలస నేతలకు దక్కకూడదని కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారనే వాదనలు సొంత పార్టీలోనే బయటపడుతున్నాయని చర్చించుకుంటున్నారుబీజేఎల్పీ లీడర్‌గా వున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డితో పాటు.. కొంత మంది ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్నారనే ఆరోపనలు సైతం పుట్టుకొస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే జరుగుతున్న పరిణామాలకు ప్రత్యక్షంగా కిషన్ రెడ్డి కనిపించక పోయినా.. ఆయన అనుచరవర్గం కొంత మంది పాత్ర మాత్రం స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. ఈ క్రమంలోనే పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలను.. పార్టీ ఆఫీసులోని నేతలు లైట్ తీసుకుంటున్నారని జోరుగా చర్చ జరుగుతోంది. గెలిచిన 8 మంది ఎంపీల్లో కూడా ఇద్దరు తప్ప.. మిగతా వారు వేరే పార్టీల నుంచి చేరిన వారే కావడంతో.. వారిని కూడా లెక్కలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి అంతే కాకుండా బీజేపీ ప్రజా ప్రతినిధులు ఎవరూ.. పార్టీ రాష్ట్ర కార్యాలయం మెట్లు ఎక్కడానికి కూడా ఇష్ట పడటం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. కిషన్ రెడ్డి, లక్ష్మణ్ మీడియా సమావేశాలు తప్ప ఇంకెవరికీ పార్టీ ఆఫీసులో సమావేశం పెట్టేందుకు వీల్లేకుండా అంక్షలు విధించారని.. పార్టీ ఇన్ సైడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మీడియా సమావేశం నిర్వహించాలంటే ఎంత పెద్ద లీడరైనా సబ్జెక్ట్ ఏంటో ముందే చెప్పి.. సబ్జెక్ట్ నచ్చితే ఓకే లేదంటే లేదు అనే రీతిలో పరిస్థితి మారిందని అనుకుంటున్నారు. పార్టీలో ఏం చెప్పాలన్న, ఏం మాట్లాడలన్న, అధ్యక్షుల వారే చెప్పాలి, లేదా జనరల్ సెక్రటరీలు మాత్రమే చెప్పాలి అన్నట్టు వ్యవహారం నడుస్తోందని నేతలు వారి సన్నిహితుల దగ్గర వాపోతున్నారట. అందుకే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి తన మకాం అసెంబ్లీకి మార్చుకున్నారని కూడా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.రాష్ట్ర బీజేపీ నేతలు ఏలేటిని టార్గెట్ చేసి.. ఆయనను పార్టీ కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ అవ్వనివ్వకుండా అడ్డుపడుతున్నారనే టాక్ వినిపిస్తోంది. పార్టీ చేసే ఏ కార్యక్రామాల్లోనూ బీజేఎల్పీ నేతకు పిలుపు ఉండదని.. కనీసం ఫ్లెక్సీల్లో కూడా ఆయన ఫోటో వేయడం లేదని ఏలేటి వర్గం ఆరోపిస్తోంది. ఇదంతా పలువురు సీనియర్ నేతలు కావాలనే చేస్తున్నారని ఏలేటీ వర్గం మండిపడుతుంది. కిషన్ రెడ్డికి తెలియకుండా ఇదంతా జరుగుతోందా.. లేక కిషన్ రెడ్డే ఇదంతా చేయిస్తున్నారా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతు న్నాయి.తాజాగా జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలోనూ బీజేఎల్పీ నేతకు ప్రయార్టీ ఇవ్వలేదని వాపోతున్నారు. ఎమ్మెల్యేలంతా కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటిస్తామని.. అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డికి ఫోన్ చేసినా.. కనీసం స్పందించలేదని ఎమ్మెల్యేలు గుర్రుగా ఉన్నారట. ప్రధాన కార్యదర్శులు, పార్టీ కార్యాలయంలో ఉంటూ అందర్నీ డామినేట్ చేయాలని చూస్తున్నారని బీజేపీ వర్గాలు మండిపడుతున్నాయి.ఈ క్రమంలోనే అసెంబ్లీలో బీజేఎల్పీ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. :ఏఒఖ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో.. పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వాని తులుగా బీజేపీ ఎంపీలు హాజరయ్యారు. బీజేపీ మెంబర్షిప్ డ్రైవ్ వేగవంతం సహా పలు కీలక అంశాలపై మీటింగ్ లో చర్చించినట్టు తెలుస్తోంది. మరి ఈ మీటింగ్ పట్ల బిజెప్ఈ సీనియర్ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.అంతర్గత విభేదాలతో రాష్ట్ర బీజేపీకి గట్టి దెబ్బ తగిలే ఛాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ముదురుతున్న నేతల తీరుతో రాష్ట్ర బీజేపీ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారింది.

# ఆరు పోస్టులు... పదుల సంఖ్యలో ఆశావహులు

రంగారెడ్డి: తెలంగాణలో క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. 9 నెలలు గడిచిపోవడంతో మలి దశ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని అంటున్నారు. వరద నష్టంపై కేంద్ర సాయం కోరుతూ ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పనిలో పనిగా?. మంత్రివర్గ కూర్పుపై అధిష్టానం అనుమతి తీసుకుంటారని చెబుతున్నారు.మొన్నటిదాకా సీఎం రేవంత్ రెడ్డి జోడు పదవులలో కొనసాగారు. పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడంతో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ బాధ్యతల నుంచి ఫ్రీ అయ్యారు.

ఇక సాధ్యమైనంత తొందరగా మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఇన్నాళ్లు క్యాబినెట్ విస్తరణకు పీసీసీ చీఫ్ నియామకమే అడ్డుగా ఉండేది. సామాజిక సమీకరణల దృష్ట్యా ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే తర్జనభర్జన కొనసాగింది. ఇప్పుడు పీసీసీ పీఠముడి వీడిపోవడంతో మంత్రి వర్గ కూర్పు ప్రభుత్వానికి సవాల్‌గా మారిందంటున్నారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలుపుకుని 11 మంది మంత్రులు ఉన్నారు. ఇంకా ఆరు ఖాళీలు ఉండగా, ఆశావహులు భారీ క్యూలో ఉన్నారు. ఎలాగైనా మంత్రి పదవి కైవసం చేసుకుని బుగ్గ కారులో తిరిగేయాలని తహతహలాడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దల ఆశీస్సుల కోసం హైదరాబాద్, ఢిల్లీ మధ్య చక్కర్లు కొడుతున్నారు. కులం, బలం, ప్రాంతం వంటి లెక్కలన్నీ వివరిస్తూ తమ అర్హతలను పరిశీలించా ల్సిందిగా వేడుకుంటున్నారు. దీంతో ఆశావహుల్లో వడపోతకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధిష్టానంతో సంప్రదిస్తున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరికీ ప్రాతినిధ్యం లేదు. ఈ విస్తరణలో ఆయా జిల్లాలకు కేబినెట్ ప్రాతినిధ్యం ఇవ్వాలని భావిస్తున్నారు సీఎం. దీంతోపాటు ఆరు బెర్తుల్లో రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశమిచ్చేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కేబినెట్ రేస్‌లో రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి వివేక్ సోదరులు, ఎడ్మ బొజ్జు, ప్రేమ్‌సాగర్ రావు ఆశలు పెట్టుకున్నారు. ఇక నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డికి దాదాపు బెర్త్ కన్ఫామ్ అయ్యిందన్నది టాక్. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ పోటీ పడుతుండగా.. హైదరాబాద్ నుంచి దానం నాగేందర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. వీరిలో ఎవరికి హైకమాండ్ కటాక్షం దక్కుతుందన్న చర్చ సాగుతోంది.

# గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుంచి నరేందర్ రెడ్డి... ?

కరీంనగర్: విద్యా కుసుమం రాజకీయాల్లోకి అడుగు పెడుతుందని వావిలాల నరేందర్ రెడ్డి ప్రకటించారు. పుట్టి పెరిగిన జగిత్యాలలో తొలి రాజకీయ ప్రకటన చేశారు. ట్యూటర్‌గా మొదలైన ప్రస్థానం.. 34 ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా సాగిందని.. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతగా కొనసాగుతున్నానని చెప్పారు.ఉత్తర తెలంగాణకు గర్వ కారణంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు ఉన్నాయని నరేందర్ రెడ్డి వివరించారు. కేజీ నుండి పీజీ వరకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని.. విద్యార్థులు వారి పేరెంట్స్, శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. శాసన మండలిలో తన వాయిస్ వినిపిస్తానని, ఏ పార్టీకి సంబంధం లేకుండా పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నానని నరేందర్ రెడ్డి వెల్లడించారు. 3 తరాల జనరేషన్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నానని, అందరికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ.. రాజకీయ వేత్తగా ఎదగాలని అనుకుంటున్నట్లు వివరించారు. రాజకీయాల్లోకి వచ్చినా.. విద్యా వ్యవస్థను వదిలేది లేదన్నారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగిస్తూ.. రాజకీయంగా రాణిస్తూ రెండు రంగాల్లో డ్యూయల్ రోల్ పోషిస్తానని స్పష్టం చేశారు. 2018లో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలిసారిగా రాజకీయ రంగప్రవేశం చేసిన నరేందర్ రెడ్డి.. గాంధీభవన్ లో చేరిన తర్వాత కరీంనగర్ లోనూ భారీ ప్రదర్శన చేపట్టారు. ఆ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు ఖాయమని హామీ లభించడంతో.. నరేందర్ రెడ్డి అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా పొన్నం ప్రభాకర్ పోటీలో నిలువాల్సి రావడంతో నరేందర్ రెడ్డి తప్పుకున్నారు. అయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. రాజకీయ పార్టీలన్నింటితోనూ నరేందర్ రెడ్డికి సత్సంబంధాలు ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ బరిలో నిలువాలని యోచిస్తున్నారు.నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజారెడ్డి కరీంనగర్‌లో పేరొందిన వైద్యురాలు. దీంతో వైద్య వర్గాల నుంచి తమకు సహకారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దశాబ్దాలుగా కరీంనగర్ లో వైద్యరంగంలో సేవలందిస్తున్న డాక్టర్ వనజారెడ్డి.. తనకున్న పరిచయాలు, సన్నిహితులు, సిబ్బంది సహకారం కూడా రాబట్టుకోవచ్చని ఆశిస్తున్నారు. 1991 నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాల పాటు లక్షన్నరకు పైగా విద్యార్థులు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదువుకున్నారు. వారు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. 90 శాతానికి పైగా గ్రాడ్యుయేట్లు ఉండటం సహజమైనందున పూర్వ విద్యార్థులందరూ కూడా తనకు మద్దతునిస్తారనే విశ్వాసాన్ని నరేందర్ రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్న టీచర్లు, సిబ్బంది అండగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల వారీగా ఉపాధ్యాయులు, తన సన్నిహితులతో సమావేశాలు జరుపుతున్నారు. నరేందర్ రెడ్డి తన అభ్యర్థిత్వం పట్ల సానుకూలత వ్యక్తమైన తర్వాతనే పోటీకి సిద్ధపడ్డారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం దక్కితే.. ఆ పార్టీ పరంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల సహకారంతో మరింత మద్దతు లభించే అవకాశం ఉంది. కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో రెడ్డి సామాజికవర్గానికి మొదటి నుంచి తనవంతుగా సహాయసహకారాలు అందిస్తుండతన పేరిట వివిఎన్ఆర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి.. పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు నరేందర్ రెడ్డి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తనకు వీలైనంత మేరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రానున్న కాలంలో తన ఫౌండేషన్ ద్వారా అత్యధిక ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందించే దిశగా నరేందర్ రెడ్డి కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు.

# లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతాం

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి**

కమాన్ పూర్: కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ద్వారా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లైన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి ఆదర్శనగర్ లో గల సాన గార్డెన్లో జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగు రాళ్ల శ్రీజ, ఇరుగు రాళ్ల రజిత, లకు లైన్స్ క్లబ్ ద్వారా కుట్టు మిషన్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇటీవల కంటి ఆపరేషన్లు, నిరుపేదలకు ఆర్థిక సహాయం, వంటి ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ అనవేన లక్ష్మీరాజ్యం లైన్ బండ సాయి శంకర్, లైన్ జబ్బార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు మరోసారి పొడిగింపు




న్యూ డిల్లీ : పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి కేంద్రం ఇచ్చిన గడువు నేటి ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉడాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేసింది. ఉచితంగా ఆధార్ కార్డుల్లోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకూ గడువు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో ఉడాయ్ అధికార వెబ్‌సైట్ లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోండిలా.. ష్ట్రబిబిజూబ:// ఎఎజీజీటష్ట్రజీజీతీ.బీతిటజీతి.ఱనీల.తిని పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు పోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు.

నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్నది.

# అధిక వడ్డీల పేరుతో డీకేజ్ టెక్నాలజీస్


హైదరాబాద్: ఉద్యోగాల పేరుతో కొన్ని కంపెనీలు.. అధిక వడ్డీల పేరుతో మరికొన్ని సంస్థలు.. పేరు ఏదైనా.. మోసం మాత్రం కామన్ అయిపోతోంది. అవును.. ఈ మధ్యకాలంలో ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేయడం తీరా కొద్దినెలల తర్వాత బిచాణా ఎత్తేయడం.. అలాగే.. అధిక వడ్డీలు పేరు చెప్పి కొన్ని సంస్థలు ప్రజల్ని నిండా ముంచేస్తున్నాయి. ఎన్ని మోసాలు వెలుగులోకి వచ్చినా.. ప్రజల్లో మాత్రం మార్పు రావడంలేదు. మొన్నామధ్య హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసి వందలాది మంది నిరుద్యోగులను రోడ్డున పడేసింది. ఉద్యోగాల పేరుతో 10 కోట్లు వసూలు చేసి నిర్వాహకులు ఉడాయించడంతో మోసపోయిన బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటన మరువకముందే హైదరాబాద్‌లో మరో ఘటన తెరపైకి వచ్చింది. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఆఐజి టెక్నాలజీస్ కంపెనీ అధిక వడ్డీల పేరుతో 700కోట్లు వసూలు చేసింది. కంపెనీలో పెట్టుబడులు పెడితే అధిక వడ్డీలు ఇస్తామని పెద్దయెత్తున ప్రచారం చేయడంతో విశేష స్పందన వచ్చింది. మొదట పెట్టుబడి పెట్టిన వాళ్లకి వడ్డీ రూపంలో అధికంగా చెల్లించారు నిర్వాహకులు. ప్రతి నెల వడ్డీలు తిరిగి చెల్లిస్తుండడంతో వేల మందితో పెట్టుబడులు పెట్టించారు కొందరు సభ్యులు. అయితే.. రెండు నెలల నుంచి డబ్బులు చెల్లించక పోవడంతో కంపెనీ నిర్వాహకులను నిలదీశారు డబ్బులు కట్టించినవారు, కట్టినవారు. దాంతో.. ఏకంగా.. మాదాపూర్‌లోని ఆఫీస్‌కి తాళం వేసి పరారయ్యారు ఆఐజి టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు.. హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహమ్మద్ ఇక్బాల్, రాహిల్ అనే వ్యక్తులు ఆఐజి సంస్థను నిర్వహిస్తున్నట్లు తేల్చారు. నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, స్టోర్స్ ద్వారా ఈ కామర్స్ రూపంలో విక్రయిస్తున్నామని నిందితులు ప్రచారం చేసినట్లు తెలిపారు. ఇక.. ఆఐజి టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులు.. సుమారు 18వేల మందిని మోసం చేసినట్లు తెలుస్తోంది. అయితే.. ఇలాంటి కంపెనీల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**-రానున్న రోజులలో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు**

**-మారుమూల గ్రామాల్లో ఉపాధి కల్పన కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**




మంథని: మారుమూల మంథని నియోజకవర్గంలోని చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని పట్టణం గోదావరిఖని రోడ్డులో గల గీట్లస్ హబ్ లో శనివారం హైదరాబాద్ కు చెందిన సెంటిలియన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మారుమూల మంథని ప్రాంతంలో సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమని అన్నారు. రానున్న రోజులలో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు రానున్నాయని వాటితో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగుల బాధలు తొలగుతాయని వారన్నారు.మరి కొన్ని రోజులలో స్కిల్ యూనివర్సిటీని మన ప్రాంతంలో స్థాపించి విద్యార్థులకు కోచింగ్ ఇప్పిచ్చి పూర్తి అవగాహన కల్పిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుంది, మంథని నుండి ప్రతి దేశంలో పని చేసే వారు ఉన్నారన్నారు. మారు మూల గ్రామాల్లో ఉపాధి కల్పన కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకట్ చుండి, డైరెక్టర్లు రాధా కిషోర్, సిద్ధార్థ, వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్ సుధాకర్ కమ్మిశెట్టి, వైస్ ప్రెసిడెంట్ వైర్లెస్ డివిజన్ హరి కమలాపురం, జనరల్ మేనేజర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, మంథని సీఈవో సిద్దు, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వరద సాయంపై నోరు మెదపని కేంద్రం

హైదరాబాద్: వరదలు మిగిల్చిన నష్టం నుంచి తెలంగాణ ఇప్పుడప్పుడే కోలుకునేలా కనిపించడం లేదు. కేంద్ర పెద్దలెవరూ సాయం పై నోరు మెదపడం లేదు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. అందులో ఇద్దరు మంత్రులు కూడా ఉన్నారు. కానీ తెలంగాణకు ఒరిగిందేమీ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో బీజేపీ నేతలు కొట్టిన డైలాగులు ఎక్కడికి పోయాయో.. ఎవరికీ అర్థం కావడం లేదని అంటున్నారు.అన్నింటికీ మించి తెలంగాణ ఎంపీలకు కేంద్ర మంత్రి పదవులు వచ్చాయి. ఇక వీరందరూ వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. వీరితో పాటు బీజేపీ ఎంపీల బృందాలు పర్యటించాయి. ఖమ్మం జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించి.. రాకాసితండాలో వరద బాధితులను పరామర్శించారు. బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని అభయమిచ్చారు.ముందుగా.. పంట పొలాల్లో ఇసుక మేటను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అందుకు తగిన ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే ఇక్కడితో డ్రామా అయిపోయిందని అంటున్నారు. వచ్చారు.. చూశారు.. వెళ్లారు. అనే కాన్సెప్ట్ లోనే నడిచిందని అంటున్నారు. కనీసం వీరెవరూ కూడా కేంద్ర పెద్దలతో మాట్లాడి నిధులు రప్పించే ప్రయత్నాలు చేయడం లేదనే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.వరదల కారణంగా తెలంగాణకు రూ.5,348 కోట్ల మేర నష్టం జరిగిందని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఓపెన్ గా ప్రకటించారు. అంతేకాదు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో జరిగిన సమావేశంలో కూడా ఇదే మాట తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రజలకు సాయం చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. కట్ చేస్తే.. ఫలితం శూన్యం. ఆయన హైదరాబాద్ నుంచి ఫ్లయిట్ ఎక్కి, అన్నీ ఇక్కడే మరిచిపోయారని, ఢిల్లీ వరకు తీసుకెళ్లలేదని అంటున్నారు.గతంలో కూడా తెలంగాణకు భారీ వరదలు వచ్చాయి. అప్పుడు హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాలకు కేంద్రం నుంచి ఆశించిన సాయం అందలేదు. అదే గుజరాత్ లో జరిగితే మాత్రం పరిగెత్తుకుంటూ వెళ్లి, కోట్ల రూపాయలు కుమ్మరిస్తారని అంటున్నారు. అక్కడ వారే ప్రజలు, ఇక్కడి వారు కారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వరదలకు తెలంగాణలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం కలిగింది. ఎంతోమంది పేదలు నిరాశ్రయులయ్యారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇవన్నీ జరగాలంటే కేంద్రం ఏదో మొక్కుబడి తంతుగా విదిలిస్తే సరిపోదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పక్కనే ఉన్న మరో తెలుగురాష్ట్రం ఏపీకి ఎక్కువ నిధులిచ్చి, తెలంగాణకు తక్కువ ఇచ్చినా ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఇలా చేస్తే.. తెలంగాణ ప్రజల్లో బీజేపీ పట్ల వ్యతిరేకత మరింత పెరుగుతుందని, ఇది వారికే నష్టమని సీనియర్ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అన్నింటికీ మించి గొప్ప విషయం ఏమిటంటే.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాక్షేమం కోసం ఒక మెట్టు దిగి పార్టీలు వేరేనా ప్రజల కోసం పార్టీలకతీతంగా పనిచేద్దామని ముందడుగు వేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# హైడ్రా స్పీడ్ కు బ్రేక్ పడినట్టేనా..?

హైదరాబాద్: హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ అంట్ అసెట్స్.. ఈ పద కొత్తగా అనిపిస్తుంది. కానీ, హైడ్రా అనగానే రెండు తెలుగు రాష్ట్రాల వారికి ఈజీగా అర్థమవుతుంది. విశ్వనగరం హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా మార్చలన్న సంకల్పంతో సీఎం చేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఇందులో భాంగా నగరానికి ఎట్టుబడులు రావాలంటే ముందుగా వరదల నుంచి విముక్తి కల్పించాలని భావించారు. చిన్న పాటి వర్షం పడినా నరకాన్ని తలపిస్తున్న రోడ్లు.. కాలువలు, నదులను తలపిస్తున్న కాలనీల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఏళ్లుగా కబ్జా అవుతూ వస్తున్న చెరువలు, కుంటలను చెర విడిపించేందుకు హైడ్రా ఏర్పాటు చేశారు. దీనికి కమిషనర్‌గా ఐసీఎస్ రంగనాథ్‌ను నియించారు. గడిచిన నెల రోజుల్లో 200 ఎకరాలకుపైగా ఆక్రమణలను తొలగించింది. ఇర హైడ్రా దూకుడుకు కబ్జాదారులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో నిర్మాణాలు చేపట్టిన వారు గజగజ వణుకుతున్నారు. హైడ్రా బుల్డోజర్ ఎప్పుడు తమ ఇంటి మీదికి వస్తుందో అన్న ఆందోళన చాలా మందిలో కనిపిస్తోంది. వేగంగా.. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా హైడ్రా తన పని తాను చేసుకుపోతంది. ఈ నేపథ్యంలో హైడ్రా స్పీడ్‌కు బ్రేక్ వేసేందుకు తెర వెనుక మంత్రాంగం నడిపిస్తున్నారు. హైడ్రాకు వ్యతిరేకంగా తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైడ్రా ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 99 రద్దు చేయాలని కోర్టును కోరారు. విచారణ చేపట్టిన కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. ఈ పిటిషన్‌లో జీహెచ్‌ఎంసీ యాక్ట్‌ను కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని పిటిషనర్ ప్రశ్నించారు. హైడ్రాకు చట్టబద్ధత లేదని విన్నవించారు.ఇదిలా ఉంటే.. హైడ్రా స్పీడు తగ్గడం లేదు. ఆక్రమణల విషయంలో తన పని తాను చేసుకుంటూ పోతోంది. గడిచిన నెల రోజుల్లోనే 200 ఎకరాలకు పైగా ఆక్రమిత స్థలాన్ని విడిపించామని తెలిపింది. ఈ క్రమంలో వెయ్యికిపైగా నిర్మాణాలు కూల్చివేసినట్లు వెల్లడించింది. అయితే హైడ్రా దూకుడుతో చాలా మంది హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. కానీ, కోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాల్సిందే అని సమర్థిస్తుంది. ముందుగా నోటీసులు ఇవ్వాలని పేర్కొంటుంది. అన్నీ పరిశీలించాకే కూల్చివేతలు చేపట్టాలని ఆదేశిస్తోంది. కోటి రూపాయల నుంచి 2 కోట్ల రూపాయలు పెట్టి విల్లాలు కొన్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్‌తో తమ డబ్బులు తమకు వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మరో ప్రాంతంలో తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతున్నారు.

# కనిపించని కమలం...

హైదరాబాద్: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య నెలకొన్ని వివాదం హైదరాబాద్‌లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. ఇద్దరు నేతల సవాళు, ప్రతిసవాళ్లతో ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయమే మారిపోయింది. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా గత మూడు రోజులుగా వివాదం కొనసాగుతూనే ఉంది.రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య ఇంత యుద్ధం జరుగుతుంటే బీజేపీ సైలెంట్ అయింది. దీంతో బీజేపీ మౌనంపై ఇప్పుడు ఆ పార్టీలోనే కాకుండా.. ఇతర పార్టీల్లోనూ జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాంతీయత అంశాన్ని లేవనెత్తారు. ఆ వ్యాఖ్యలు కాస్త పెద్ద దుమారమే రేపాయి. తెలంగాణ, ఆంధ్ర అంటూ చేసిన వ్యాఖ్యలపై అంతటా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. చాలా మంది ఆ వ్యాఖ్యలను ఖండిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో దీనిని క్యాష్ చేసుకోవాల్సిన బీజేపీ సైలెంటుగా ఉండిపోవడంపై ఆ పార్టీలోని క్యాడర్ కూడా అసంతృప్తితో ఉందని టాక్ నడుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ గ్రేటర్ హైదరాబాద్ లో మాత్రం ఆ పార్టీకి చెప్పుకోదగిన బలం లేదు. కానీ.. బీజేపీకి మాత్రం అంతోఇంతో బలం ఉంది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ పెద్ద సంఖ్యలో కార్పొరేటర్లను గెలిపించుకుంది. ఇప్పుడు ఆ పార్టీకి నగరంలోని కార్పొరేటర్లు సైతం పెద్ద బలం. ఇదిలా ఉంటే.. మరో ఏడాదిన్నరలో గ్రేటర్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ నేత చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా మలచుకోవాల్సింది పోయి



ఇలా మిన్నకుండడంపైనా విమర్శలు వస్తున్నాయి.రాష్ట్రంలో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీల బలం కూడా పెరిగింది. గత రెండు ఎన్నికల్లోనూ ఆ పార్టీ సత్తా చాటింది. ఓటు బ్యాంకును సైతం పెంచుకుంది. అయితే.. ఈ క్రమంలో నగరంలో ఓ రేంజ్‌లో కొనసాగుతున్న ఈ వివాదంపై బీజేపీ కూడా తన స్టాండ్‌ని వినిపిస్తే బాగుండేదని కామెంట్లు వినిపిస్తున్నాయి. కేసీఆర్‌ను.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారపడితే పార్టీకి మరింత మైలేజీ వచ్చేదని టాక్ నడుస్తోంది. దీని వెనుక ఉన్న కారణం ఏంటా అనేది ఎవరికీ అర్థం కాని విషయం. రాష్ట్రంలో ఏ చిన్న గొడవ జరిగినా.. ఏ సమస్య వచ్చినా ఇట్టే స్పందించే కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదనే ప్రశ్నలు? వస్తున్నాయి. ఇప్పటికైనా ఈ అంశంపై స్పందిస్తారేమో చూద్దాం.

# గాంధీపై హత్యాయత్నం కేసు

హైదరాబాద్: మూడు రోజులు తెలంగాణ రాజకీయాలను కాకా పుట్టిస్తున్న అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి వివాదం మరో మలుపు తిరిగింది. కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్య తీసుకున్నారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు కుమారుడు, మరో ఇద్దరు నేతలను కూడా ఈ కేసులో చేర్చారు. పీఏసీ ఛైర్మన్‌గా చేయడం వివాదం మొదలైంది. పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారికి పదవులు ఇవ్వడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడాని కంటే ముందే వాళ్లంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము పంపించిన గాజులు చీర ధరించి ప్రజల్లో తిరగాలని అన్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఇంకా బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా పార్టీలో ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి మీడియాతో మాట్లాడాలని సూచించారు. లేదంటే తానే గాంధీ నివాసానికి వెళ్లి ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తానని చెప్పారు. ఇలా మొదలైన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గాంధీ ఇంటికి బయల్దేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే ఇంతలో తన అనుచరులతో గాంధీ మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చారు. గాంధీ అనుచరులు కొందరు కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద విధ్వంసం సృష్టించారు. అటు కౌశిక్ రెడ్డి అనుచరులు కూడా కోడిగుడ్లు, టమోటాలతో ఎదురు దాడి చేశారు. ఇటు నుంచి రాళ్లు ఇతర వస్తువులతో గాంధీ అనుచరులు దాడి చేశారు. ఇలా గురువారం కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద యుద్ధ వాతావరణం తలపించింది. పోలీసులు జోక్యం చేసుకొని గాంధీని అక్కడి నుంచి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే సాయంత్రానికి పోలీసు కమిషనరేట్ వద్ద మళ్లీ హడావుడి మొదలైంది. కౌశిక్ రెడ్డికి మద్దతు సీన్‌లోకి బీఆర్ఎస్ కీలక నేతలు హరీష్‌సహా ఇతరులు వచ్చారు. ఈ హైడ్రామా అర్ధరాత్రి వరకు కొనసాగింది. శుక్రవారం కూడా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు గాంధీ ఇంట్లో సమావేశానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కౌశిక్ రెడ్డిని కూడా మరోసారి హౌస్ అరెస్టు చేశారు. ఇలా రెండు రోజుల పాటు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. గాంధీని విమర్శించే క్రమంలో కౌశిక్ రెడ్డి ఆంధ్ర వాళ్లు అంటూ తేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందిస్తోంది. మరోవైపు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ల గళాటా చేసిన గాంధీతోపాటు ఆయన బంధువులు, అనుచరులపై కేసులు పెట్టింది. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి విధ్వంసం చేసిన కేసులో అరికెపూడి గాంధీ, ఆయన సోదరుడు, కుమారుడితోపాటు కార్పొరేటర్లు, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్‌పై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టారు. ఇప్పుడు ఇది తెలంగాణలో తీవ్రం సంచలనంగా మారుతోంది.

# 10 వేల కోట్లు వీలైనంత తొందరగా అందించండి

హైదరాబాద్: రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు.. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు – తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు.

వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు.

# అందుబాటులోకి రానున్న వందే భారత్ కొత్త సిరీస్ ట్రైన్స్

హైదరాబాద్: దేశంలో వందే భారత్ ట్రైన్లకు డిమాండ్ పెరుగుతోంది. ప్రతి రాష్ట్రం తమకు వందేభారత్ ట్రైన్స్ కావాలని కేంద్రం ముందు డిమాండ్లు ఉంచుతోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55 సర్వీస్ లు అందుబాటులో ఉండగా.. త్వరలో నాలుగు వందేభారత్ లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే వీటికున్న డిమాండ్ ని బట్టి కోచ్ ల సంఖ్యను పెంచారు. ఇప్పుడు వందే భారత్ కొత్త సిరీస్ 20 కోచ్ ల తో రాబోతోంది. ఇప్పటి వరకు ఉన్న వందేభారత్ ట్రైన్స్ కి 8 లేదా 16 కోచ్ లు ఉంటున్నాయి. వీటి సంఖ్య ఇప్పుడు 20కి పెంచుతున్నారు. కోచ్ ల సంఖ్య పెరిగితే ప్రజలకు మరింత చేరువ కావొచ్చని, మరింతమంది ప్రయాణించే వీలుంటుందని రైల్వే శాఖ అంచనా వేస్తోంది. వందే భారత్ స్టాండర్డ్ వెర్షన్ 16 కోచ్ లతో ఉంటుంది. ఐదేళ్ల క్రితం వందేభారత్ మొదలైంది కూడా ఈ 16 కోచ్ లతోటే. ఆ తర్వాత వందేభారత్ మినీ అంటూ 8 కోచ్ ల ట్రైన్ ని ప్రవేశ పెట్టారు. ఇప్పుడు కోచ్ ల సంఖ్య 20కి పెంచుతూ కొత్త సిరీస్ ని లాంఛ్ చేస్తున్నారు. ఒకేసారి నాలుగు రైళ్లను ప్రారంభించబోతున్నారు. అందులో ఒకటి తెలంగాణ నుంచి నడుస్తుంది. సికింద్రాబాద్?నాగ్‌పూర్ ఆరెంజ్ వందేభారత్ 20 కోచ్ లతో పట్టాలపై పరుగులు తీయడానికి సిద్ధంగా ఉంది. ఈనెల 16న దీన్ని ప్రారంభిస్తారు. చెన్నైలోని ఇంటిగ్రెల్ కోచ్ ఫ్యా క్టరీలో వందే భారత్ ట్రైన్లు తయారవుతున్నాయి. 20కోచ్ లతో నాలుగు కొత్త రైళ్లు తయారు కాగా వాటిలో రెండింటిని ఉత్తర రైల్వే జోన్ కు ఇచ్చారు. తూర్పు రైల్వే జోన్ కు ఒకటి, సెంట్రల్ రైల్వే జోన్ కు మరొకటి కేటాయించారు. హైదరాబాద్ –నాగ్‌పూర్ మధ్య ప్రారంభించాల్సిన కొత్త రైలుని గతంలోనే మంజూరు చేశారు. ప్రస్తుతం 8 కోచ్ లు ఉండే వందే భారత్ రైలులో 530 సీట్లు ఉంటాయి. 16 కోచ్‌ల ట్రైన్ లో 1,128 సీట్లు అందుబాటులో ఉంటాయి. కొత్తగా ప్రవేశపెట్టబోతున్న 20 కోచ్‌ల ట్రైన్ లో అదనంగా మరో 312 సీట్లు ఉంటాయి. అంటే మొత్తం రైలులో ఉన్న సీట్ల సంఖ్య 1,440 అనమాట. దేశవ్యాప్తంగా



వందే భారత్ ట్రైన్లకు మంచి గిరాకీ ఉంది. ఈ ట్రైన్ లో వెళ్తే సమయానికి గమ్యస్థానం చేరుకుంటామనే నమ్మకం ప్రయాణికుల్లో ఉంది. చార్జీ ఎక్కువే అయినా సౌకర్యాల పరంగా బాగుంటుంది కాబట్టి అందరూ దీన్నే ప్రిఫర్ చేస్తున్నారు. అందుకే ఆక్యుపెన్సీ రేషియో గరిష్టంగా 130 శాతానికి పెరిగింది. గిరాకీ పెరుగుతోంది కాబట్టే కోచ్ ల సంఖ్యను 20కి పెంచి కొత్త ట్రైన్లు తీసుకొస్తోంది రైల్వే శాఖ. 20 కోచ్ ల ఉంటే కొత్త సిరీస్ వందేభారత్ లో 3 ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ లు ఉంటాయి. 17 ఎకానమీ కోచ్ లు ఉంటాయి. ఇవి ఏసీ చైర్‌కార్ లు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 2 కొత్త వందేభారత్ లు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిని ఈనెల 16న వర్చువల్ గా ప్రారంభిస్తారు. అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వీటిని ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇందులో ఒకటి హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ మధ్య నడుస్తుంది. మరో ట్రైన్ విశాఖపట్నం నుంచి ఛత్తీస్ ఘఢ్ లోని దుర్గ్ వరకు వెళుంది. ఈ కొత్త ట్రైన్లు ఎక్కువ కోచ్ లతో వస్తున్నాయి. వీటి సక్సెస్ రేటు ఎలా ఉంటుందో, ఆక్యుపెన్సీ రేషియో ఎలా ఉంటుందో చూడాలి.

# తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా సాంకేతిక విద్యామండలి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి త్వరలోనే యూనివర్సిటీగా మారనుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల పర్యవేక్షణ కోసం ఏర్పాటుచేసిన సాంకేతిక విద్యామండలిని వర్సిటీగా మారనుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజినీరింగ్ కాలేజీలుగా హోదా పెంచిన నేపథ్యంలో.. ప్రత్యేకంగా ఆ కళాశాలల నియంత్రణకు ఓ యూనివర్సిటీ అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఇప్పటికే గుజరాత్‌లో పనిచేస్తున్న సాంకేతిక విశ్వవిద్యాలయంపై విద్యాశాఖ అధ్యయనం చేసింది.రాష్ట్రంలో ప్రస్తుతం 173 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 140 వరకు జేఎన్‌టీయూ–హైదరాబాద్ పరిధిలో ఉండగా.. మరో 15 కళాశాలలకు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నడుస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవలే వికారాబాద్ జిల్లాలోని కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ విద్యాసంవత్సరం నుంచే ఈ కళాశాల అందుబాటులోకి వచ్చింది. దీంతోపాటు మరో 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఇంజినీరింగ్ కళాశాలలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 2025–26వ విద్యాసంవత్సరం నుంచి ఈ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

**ఎస్‌బీటెట్ పరిధిలో 114 పాలిటెక్నిక్‌లు..**

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ప్రస్తుతం 57 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు, 57 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. అయితే ఇంజినీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ ఇచ్చే అధికారం ఆ బోర్డుకు లేదు. ఈ కారణంగా టెక్నికల్ బోర్డును వర్సిటీగా మారిస్తే భవిష్యత్తులో ఎన్ని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలొచ్చినా సమస్య ఉండదని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. జేఎన్‌టీయూహెచ్‌పై తగ్గనున్న భారం..

టెక్నికల్ బోర్డును యూనివర్సిటీగా మార్చడంతో.. జేఎన్‌టీయూహెచ్‌పై పనిభారం తగ్గనుంది. జేఎన్‌టీయూహెచ్ కింద ప్రస్తుతం 140 వరకు ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు 80 వరకు ఫార్మసీ కళాశాలలు, మరో 94 మేనేజ్‌మెంట్ కళాశాలలతోపాటు వర్సిటీ కళాశాలలు మరో 8 ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఈ కాలేజీలకు మరిన్ని వస్తే.. యూనివర్సిటీపై భారం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గుజరాత్‌లోనూ టెక్నికల్ యూనివర్సిటీ (ఏజ) పనిచేస్తోంది. అదే తరహాలో ఇక్కడా సాంకేతిక విద్యామండలిని తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా మారనుంది.

# ప్రాంతీయ అంశం పార్టీ వాయిస్సా.. సొంత వ్యవహారమా?

హైదరాబాద్: కారు పార్టీలో ఏం జరుగుతోంది? అంతర్గత కలహాలు ఆ పార్టీని చుట్టుముట్టాయా? కొద్దిరోజులుగా ఎడముఖం పెడముఖంగా ఉన్ననేతలతో కేసీఆర్‌కు దూరం పెరిగిందా? కౌశిక్‌రెడ్డి వ్యవహారంతో కారు పార్టీ రెండు ముక్కలైందా? కౌశిక్ ప్రాంతీయ అంశం పార్టీ వాయిస్సా.. సొంత వ్యవహారమా? సొంతంగా మాట్లాడితే పార్టీ సస్పెండ్ చేస్తుందా? ఇవే ప్రశ్నలు తెలంగాణ రాజకీయ నేతలను వెంటాడుతున్నాయి. కష్టాలు వచ్చినప్పుడే దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. కాస్త కోలుతున్న తర్వాత సమస్యలు కొలిక్కివస్తాయి. కానీ కారు పార్టీకి పవర్ పోయిన నుంచి వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోవడం.. నేతలు వెళ్లిపోవడం, ఇప్పుడు అంతర్గత కలహాలు వెంటాడుతున్నాయి. దీన్ని హ్యాండిల్ చేయలేక గులాబీ బాస్ సతమతమవుతున్నారు. అసలే బోలెడు సమస్యలతో గింజుకుంటున్న కారు పార్టీ.. కౌశిక్ వ్యవహారంతో ఆ పార్టీ రెండుగా చీలిపోయిందనే వాదన బలంగా వినిపిస్తోందిబీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి రావడానికి గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు కీలకపాత్ర పోషించారు. కేసీఆర్ మంచి చేస్తారని నమ్మారు. పెద్దాయన ఉండగా అంతా మంచి జరుగుతుందని భావించారు. ప్రస్తుతం అధికారం కోల్పోయినా.. గ్రేటర్ ప్రజలు ఆదరణ చూపారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో కారు పార్టీ విజయం సాధించింది. కారు బలంగా ఉందని నమ్మారు. హైదరాబాద్ సిటీలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఉంటున్నారు. వారి మధ్య ఏనాడూ ప్రాంతీయ విభేదాలు రాలేదు. కారులోని నేతల మధ్య ఈ చిచ్చు మొదలైంది. ఈ వ్యవహారం ఎప్పటి నుంచి ఉందో తెలీదుగానీ.. గురువారం నాటికి తారాస్థాయికి చేరింది.ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడిన మాటలతో ఆ పార్టీలో కొందరు నేతలు షాకయ్యారు.. మరికొందరు తప్పుబట్టారు కూడా. ఇంతకీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసి ప్రాంతీయ కామెంట్స్ ఆయన సొంతమా? లేక పార్టీ వాయిస్‌ని బయటపెట్టారా? ఇదే చర్చ తెలంగాణ అంతటా నెలకొంది.

ఒకవేళ కౌశిక్ వ్యవహారమైతే ఆయనపై పార్టీ వేటు వేయడం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీ వాయిస్ అయితే రెండుగా చీలిపోవడం ఖాయమని నేతలు చర్చించుకుంటున్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్‌కు ఈ తరహా సమస్యలు రాలేదుదీనివల్ల కారు పార్టీకి గ్రేటర్‌లో ఊహించని దెబ్బ తగులుతుందన్నది నేతల అంతర్గత మాట. ఎందుకంటే ప్రతీ నియోజకవర్గంలోనూ వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఉన్నారు. ఈ వ్యవహారం తర్వాత వారితో అభద్రతా భావం వచ్చినట్టు కనిపిస్తోంది. బస్సుల్లో, రోడ్లపై ఇప్పుడు దీనిపైనే ప్రజలు చర్చించుకుంటున్నారంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న ఈ రచ్చకు పెద్దాయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయలేదుసైలెంట్‌గా ఉండడం వల్ల ఒక్కోసారి అనర్థాలు వస్తాయని గులాబీ అధినేతకు బాగా తెలుసు. అయినా సైలెంట్ వెనుక కారణమేంటి? కౌశిక్ వ్యవహారంతో గ్రేటర్ హైదరాబాద్ లోని కారు పార్టీ నేతలు ఆలోచనలో పడినట్టు వార్తలు గుప్పుమన్నాయి. ఇప్పటికైనా కేసీఆర్ మౌనం వీడకుంటే పార్టీకి మరింత నష్టం కలుగుతుందనే భావన ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది.

# నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలి

**– భక్తిశ్రద్ధలతో నిమజ్జనం వైభవంగా చేపట్టాలి**

**– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్**

**– సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ**



సిరిసిల్ల: వినాయక మండపాల నిర్వాహకులు నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ నెల 17న మంగళవారం వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అధికారులు సూచించిన మేరకు సౌండ్ బాక్సు పెట్టుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం

**- బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్**
**నష్టాల్లో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ ను మరింత పాతాళంలోకి తొక్కే కుట్ర**
**- దాదాపు రూ. 750 కోట్లకు పైగా స్వాహా చేసే ప్రయత్నం**
**- సీబీఐ విచారణకు డిమాండ్**



హైదరాబాద్: వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిలిచిన దాదాపు 35 లక్షల టన్నుల వడ్ల టెండర్ లో పారదర్శకత లోపించిందని, ఇందులో దాదాపు రూ. 750 కోట్లకు పైగా కుంభకోణం జరిగినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. టెండర్ల ప్రక్రియ నిర్వహించిన విధానమే ఈ అనుమానాలకు కారణమని ఆయన తెలిపారు. టెండర్ ప్రక్రియలో పాల్గొన్నవారికి వేలకోట్ల రూపాయల సామర్థ్యం ఉండాలని కండిషన్లు పెట్టి.. తమ అనుయాయులకు మాత్రమే అవకాశం దక్కేలా చేశారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కువమంది బిడ్డింగ్ లో పాల్గొంటే వాళ్ల అక్రమాలకు అవకాశముండదని, కండిషన్లు పెట్టి చాలామంది మిల్లర్లు బిడ్డింగ్ లో పాల్గొనకుండా చేశారని శంకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాయల్ శంకర్ మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగప్ప, విఠల్, బిజెపి సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సిన వడ్ల కొనుగోలు టెండర్లను తక్కువధరకే బిడ్డర్లకు అప్పగించి, వేల కోట్ల రూపాయల అక్రమాలకు, అవతవకలకు కారణమైందని పాయల్ శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 90 రోజుల్లోగా 35 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను రూ. 7,250 కోట్లు ప్రభుత్వ ఖజానాకు చెల్లించి, మిల్లర్ల దగ్గరి నుంచి తీసుకెళ్తామన్న బిడ్డర్లపై ఈరోజు ఇచ్చిన గడువు దాటిపోయినా, ప్రభుత్వం బిడ్డర్లకు కనీస ఫెనాల్టీ ఎందుకు వేయలేకపోయిందని పాయల్ శంకర్ ప్రశ్నించారు. అలాగే కట్టినటువంటి డిపాజిట్ ను ప్రభుత్వం ఎందుకు జప్తు చేయడం లేదని ప్రశ్నించారు.

మిల్లర్లంతా ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టి వడ్లు కొనుగోలు చేసిందో అంత వాళ్ల దగ్గరున్న స్టాక్ కు డబ్బు చెల్లిస్తామన్న కూడా ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదని శంకర్ వెల్లడించారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు టెండర్ పెడితే బిడ్డర్లు 90 రోజుల లోపల రూ. 7,245 కోట్లు బిడ్డర్లు ప్రభుత్వంకు చెల్లించి, వడ్లను తీసుకెళ్లాల్సి ఉండగా... కాని అలా జరగకుండా మిల్లర్ల దగ్గర నుంచి బిడ్డర్లు నేరుగా రూ. 2,230 డబ్బు చెల్లించమని బిడ్డర్లు మిల్లర్లపై ఒత్తిడి చేసి, కొందరు మిల్లర్ల దగ్గర ఇప్పటికే డబ్బులు వసూలు చేశారంటూ మండిపడ్డారు. అంటే.. క్వింటాలుకు రూ. 227 చొప్పున టన్నుకు రూ. 2,270 బిడ్డర్ మిల్లర్ దగ్గర నుంచి అదనంగా వసూలు చేసినట్లు సంచనల వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ అదనంగా వసూలు చేసిన ఈ డబ్బు ఎక్కడికి వెళ్లిందంటూ ప్రశ్నించారు. 2024-25 ఖరీఫ్ లో దాదాపు 75 లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని, అందుకే గోదాంలను ఖాళీ చేసేందుకే టెండర్ల ద్వారా వడ్లు అమ్మినట్లు చెబుతున్న ప్రభుత్వం మాటల్లో చిత్తశుద్ధి లేదని పాయల్ శంకర్ అన్నారు. బిడ్డర్లు దక్కించుకున్నన వ్యక్తులు ఇప్పటివరకు కనీసం 10 లక్షల టన్నుల ధాన్యం కూడా లిఫ్టు చేయలేదని, 2023-24 ఖరీఫ్ లో కొన్నటువంటి 30 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్, 2023-24 రబీ లో కొన్నటువంటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో గోదాంలు నిండుగా ఉన్నాయని చెప్పారు. మరి, త్వరలో రాబోయే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారని ఆయన నిలదీశారు.

ఒకవేళ బిడ్డర్లు వెంటనే మిల్లర్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రాబోయే పంట మళ్లీ రోడ్డుపాలు అయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత సీజన్ లో వర్షానికి రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయారని పాయల్ శంకర్ గుర్తు చేశారు. తేకాకుండా క్వింటాలుకు 2007 రూపాయల చొప్పున కొన్న బిడ్డరు.. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ తో కలిపి ధర పెరగనుండటంతో ఈ వడ్లనే రీసైక్లింగ్ చేసే ప్రమాదముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ అదే జరిగితే అది మరో పెద్ద కుంభకోణానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే వేలకోట్ల నష్టాల్లో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ దాదాపు 55 వేల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని ఆయన గుర్తుచేశారు. పారదర్శకత లేని ప్రభుత్వ నిర్ణయాలతో సివిల్ సప్లై కార్పొరేషన్ పూర్తిగా అధ:పాతాళానికి పోవడం ఖాయమని శంకర్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్న అప్పులు, నష్టాలపై కార్పొరేషన్ అప్పుల్లో కూరుకుపోయి, నష్టాలు చవిచూసిందని బిజెపి ప్రభుత్వానికి స్పష్టంగా వివరించినప్పటికీ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ పంథానే అవలంభించడం బాధాకరమని పాయల్ శంకర్ గుర్తుచేశారు. చత్తీస్ గఢ్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పారదర్శకత విధానాన్ని అధ్యయనం చేయమని, అదే విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ కూడా అవలంభించాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా అప్పుల్లో ఉన్నటువంటి కార్పొరేషన్ నష్టాల్లో ఉన్న కార్పొరేషన్ ను గట్టెక్కించగలిగే అవకాశం ఉందని చెప్తున్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బిజెపి సూచనలను పెడచెవిన పెడుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారకపోతే రాబోవు రోజుల్లో మరింత నష్టాలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. మరో నెలరోజుల్లో ఖరీఫ్ పంట చేతికొచ్చే అవకాశం ఉండటంతో గోదాములను ఖాళీ చేయాల్సి ఉందని సూచించారు. అంతేకాకుండా, కోట్లాది రూపాయల విలువైన వడ్లు సంబంధిత మిల్లర్లకు ఇచ్చినప్పుడు ఎటువంటి పూచికత్తు, బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్రభుత్వ సొమ్ముతో కొన్న వడ్లను మిల్లర్లకు దారాధత్తం చేస్తున్నదంటూ ప్రభుత్వ తీరుపై శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 3 కోట్ల విలువ గల మిల్లర్ కు రూ. 30 కోట్ల విలువ కలిగిన వడ్లను ఇచ్చినప్పుడు సంబంధిత మిల్లర్ తిరిగి ప్రభుత్వానికి బియ్యం ఇయ్యనప్పుడు దానికి బాధ్యత ఎవరిదంటూ శంకర్ నిలదీశారు. లక్ష రూపాయల టెండర్ పెడితే సవాలక్ష కండిషన్లు పెట్టే ప్రభుత్వం వేలకోట్ల రూపాయల వడ్లను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నపుడు ఎటువంటి గ్యారంటీ లేకుండా ఆ వడ్లను కట్టబెట్టడం ప్రభుత్వ అసమర్థతేనని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు టెండర్లలో పాల్గొన్న బిడ్డర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన 7,250 కోట్లు చెల్లించి, ధాన్యం తీసుకెళ్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఇంతటి భారం పడేది కాదంటూ హితవు పలికారు. దీని కారణంగా నేడు ప్రభుత్వం రూ. 54 వేల కోట్లకు గాను సంవత్సరానికి రూ. 3 వేల నుంచి 4 వేల కోట్ల దాకా వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో కొందరు బినామీలమీద, గుమాస్తాల మీద, లీజు మిల్లుల పేరుమీద లైసెన్సులు పొంది, తద్వారా కోట్ల రూపాయల వడ్లు తీసుకొని, ప్రభుత్వానికి ఎగ్గొట్టే ప్రయత్నం చేసినా, ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. వడ్లు కొనుగోలు చేసిన మిల్లర్ల ఆస్తుల విలువలు కేవలం లక్షల్లో ఉన్నప్పటికీ.. కోట్లాది రూపాయల సొమ్మును వారి నుంచి ఎలా రికవరీ చేస్తుందని శంకర్ నిలదీశారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోలు టెండర్లలో జరిగినటువంటి అవకతవకలపై న్యాయనిపుణులతో లోతుగా చర్చించి, పార్టీ అనుమతితో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని శంకర్ తెలిపారు. ఈ భారీ కుంభకోణంపై సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేయడానికి భారతీయ జనతా పార్టీ నిర్ణయం తీసుకుందని శంకర్ వెల్లడించారు.

# రైల్వే స్టేషన్ లో గంజాయి స్వాధీనం

**ఒకరు అరెస్టు**

సికింద్రాబాద్: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జీఆర్పీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. 4.61లక్షల విలువైన 18.5కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు సికింద్రాబాద్ జీఆర్పీపీ డిఎస్పి ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఇన్ స్పెక్టర్ సాయీశ్వర్ గౌడ్ ఆద్వర్యంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో ఒడిశాకు చెందిన సుదర్శన్ గంజాయి బ్యాగ్ లతో పట్టుపడ్డాడని డీఎస్పీ తెలిపారు. చాయి అమ్ముకునే సుదర్శన్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ మార్గాన్ని ఎన్నుకొన్నాడని అందులో భాగంగా ఒడిశాలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి సికింద్రాబాద్ మీదుగా తరలించి గుజరాత్ లో ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. అతడి వద్ద నుండి 4లక్షల 61వేల విలువైన 18.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తరలించినట్లు వెల్లడించారు.

# ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య



హైదరాబాద్: తండ్రి మందలించడంతో కుమారుడు ఉరివేసుకొని (విద్యార్థి) ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పీయస్ పరిధిలో జరిగింది. మృతుడు చింతల్ లో ప్రయివేట్ కాలేజీలో ఇంటర్ విద్యార్థి అశోక్.. స్నేహితులతో కలసి రాత్రి నిమజ్జనానికి వెళ్లి, ఉదయం ఇంటికి వచ్చిన అతన్ని చెప్పకుండా వెళ్లావంటూ తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై గదిలోకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం వరకు బయటికి రాకపోవడంతో లోపలికి వెళ్లి చూడగా అశోక్ విగతజీవిగా కనిపించాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు భరోసా కోసం ఎదురు చూపులు

నల్గోండ: తెలంగాణలో రైతాంగానికి సాగు కష్టాలు తప్పడం లేదు. వర్షాభావ పరిస్థితుల వల్ల గత రెండు వ్యవసాయ సీజన్లను రైతులు నష్టపోయారు. ఈ సారి రుతు పవనాలు సరైన కాలంలోరాలేదు. రాష్ట్రంలో వర్షాలు ఒకింత ఆలస్యం అయినా.. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ల వల్ల ప్రాజెక్టులు అన్నీ నిండిపోయాయి. కాల్వల్లో నీరు పారుతోంది. చెరువులు కుంటలు పూర్తిగా జల కళతో ఉట్టిపడుతున్నాయి. నీరు ఉండటంతో రైతులంతా వ్యవసాయ పనుల్లోకి దిగినా వ్యవసాయం చేసుకోవడానికి అవసరమైన సాగు పెట్టుబడుల్లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన వ్యవసాయ పెట్టుబడుల సాయం ' రైతు భరోసా ' ఇంకా అందలేదు. 2018 డిసెంబరు నుంచి 2023 డిసెంబరు దాకా రైతుల పేరున ఉన్న రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే మూడు విడతల్లో రుణాలు మాఫీ చేశామని ప్రకటించింది. అయినా, ఇంకా వేలాది మంది రైతులు అర్హులు అయినా పంట రుణాలు మాఫీ కాలేదు. ఆ వ్యవహారాన్ని చక్కదిద్దే పనిలో ఉన్న ప్రభుత్వం రైతు భరోసాను విస్మరించిందన్న విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ' రైతు బంధు ' పేర పెట్టుబడుల కోసం ఒక ఎకరాకు, రూ.5వేల చొప్పున ఏటా రూ.10వేలు సాయం చేసేది. కాంగ్రెస్ తమ ఎన్నికల హామీల్లో బాగంగా ప్రధాన హామీగా ఇచ్చిన రైతు భరోసాలో ప్రతీ ఎకరాకు రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు పంట పెట్టుబడి సాయంగా అందిస్తామని పేర్కొంది. రైతు బంధు పేరును అయితే మార్చి రైతుభరోసాగా పేర్కొన్నది కానీ, ఇంకా సరైన విధివిధానాలు రూపొందించలేదు. ఎన్ని ఎకరాల వరకు సాయం అందించాలి..? ఎందరికి అందించాలి..? వంటి వివరాలు సేకరిస్తోంది. గతంలో రైతు బంధు కింద సాగుయోగ్యం కానీ భూములకు, సాగులోలేని భూములకు, కొండలు, గుట్టలతో పాటు, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్లాట్లుగా మారిన వ్యవసాయ భూములు, ఫామ్ హౌజ్ లకు కూడా ధనవంతులైన వారికి రైతు బంధు అందిందన్న విమర్శలతో రైతు భరోసాను కేవలం అర్హులకే పరిమితం చేయాలని ప్రభుత్వం భావించింది. కానీ, రుణ మాఫీ కార్యక్రమంతో రైతు భరోసా అటకెక్కినట్లు కనిపిస్తోందన్న అభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతు భరోసా అందాల్సిన రైతుల సంఖ్యపై వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చింది. ఉమ్మడి నల్గొండ పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో 11.10లక్షల మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా 21 లక్షల ఎకరాల సాగు భూమికి సాయం అందాల్సి ఉంది. నల్గొండలో 5.50లక్షల మంది రైతులు, సూర్యాపేట జిల్లాలో 3.50లక్షల మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2.10లక్షల మంది రైతులు పంట పెట్టుబడి సాయం రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో రైతు బంధు కింద పెట్టుబడి సాయం అందించడానికి ఎలాంటి పరిమితి (సీలింగ్) లేదు. కానీ, రైతుభరోసాలో 5, 10, 15 ఎకరాల కేటగిరీలుగా విభజించినట్లు చెబుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదకొండు సార్లు రైతు బంధు అందించారు. కాగా, ఉమ్మడి జిల్లాకు రూ.1450 కోట్ల బడ్జెట్ అవసరం అయ్యేది.

ఇపుడు కొత్త ప్రభుత్వం ఎకరాకు రూ.7500 సాయం అందించనున్న కారణంగా జిల్లా రైతు భరోసా కోసం రూ.2175 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. అంటే ప్రతీ సీజన్ కు అదనంగా రూ.725 కోట్లు అదనంగా అవసరం పడుతోంది. దీంతో రైతుల ఖాతాలను వడబోసి, అర్హులను గుర్తించే పనిని జరుగుతోంది. రైతు బంధు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ ఇప్పటికే నివేదిక కూడా అందించింది. నిదుల కొరత లేదా, రైతు రుణ మాఫీపైన మాత్రమే ద్రుష్టి పెట్టడం వల్ల రైతు బంధు కింద పంట పెట్టుబడి సాయం అందించడంలో ఆలస్యం జరుగుతోందని అనిపిస్తోందని, వ్యవసాయ సీజన్ పూర్తయ్యాక సాయం అందిస్తారా అన్న ప్రశ్నలు రైతు సంఘాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.

# మెంబర్ షిప్పే.... లిట్మస్ టెస్ట్...

హైదరాబాద్: తెలంగాణపై భారీగా ఆశలు పెట్టుకున్న కమలం పార్టీ?. కొత్త అధ్యక్షుడిగా సరైన నేతను ఎంపిక చేయాలని చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా పలువురు నేతల పేర్లను పరిశీలిస్తున్న బీజేపీ పెద్దలు కార్యకర్తల్లో బలం ఉన్న నేతకే పట్టం కట్టాలని నిర్ణయించుకున్నట్లు తాజా సమాచారం. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్ష పదవి ఆశిస్తున్న నేతలు అందరికీ పార్టీ సభ్యత్వ నమోదు పరీక్ష పెట్టినట్లు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో బలపడుతూ వస్తున్న బీజేపీ? వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కార్యకర్తల బలం ఎక్కువగా ఉండాలని భావిస్తోంది. ఇందుకోసం గత ఎన్నికల్లో పోలైన 70 లక్షల ఓట్లను పార్టీ సభ్యత్వంగా నమోదు చేయించాలని ఆశిస్తోందంటున్నారు. ఈ టార్గెట్ను చేరుకోడానికి పార్టీ నేతలకు బాధ్యతలు అప్పగించినట్లు చెబుతున్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్రావు, ధర్మపురి అర్వింద్తోపాటు మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావు ఆశలు పెట్టుకున్నారు. ఈ ముగ్గురు ఎవరికి వారే తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ నేత ఈటల రాజేందర్ చాలాకాలంగా అధ్యక్ష పదవి ఇస్తారని ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్కు తానే ప్రత్యామ్నాయ నేతగా ఎదగాలనే లక్ష్యంతో బీజేపీలో చేరిన ఈటల? బీజేపీ సభ్యత్వం తీసుకున్న నాటి నుంచి అధ్యక్ష పదవిపైనే గురిపెట్టారు. పార్టీ కూడా ఆయనకు ఆ స్థాయి గౌరవమే ఇచ్చింది. కానీ, కాషాయ సిద్ధాంతాలను అనుసరించి ఇప్పటివరకు ఈటలకు అధ్యక్ష పదవిపై ఇవ్వకుండా నెట్టుకొచ్చింది. ఇక ఆయన పోటీగా మరో ఇద్దరు ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావు అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తుండటంతో పార్టీ ఈ నలుగురికి పరీక్ష పెట్టిందంటున్నారు. రాష్ట్రంలో 70 లక్షల సభ్యత్వాలను చేరుకోవాలంటే ప్రతి బూత్లో కనీసం 200 మంది కార్యకర్తలను సంపాదించాలని భావిస్తోంది కమలం పార్టీ. దీంతో పార్టీ అగ్ర నేతలంతా రంగంలోకి దిగి పార్టీ సభ్యత్వ నమోదును ఓ యజ్ఞంలా చేస్తున్నారంటున్నారు. ఎంపీ ఈటలతోపాటు రఘునందన్రావు, అర్వింద్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావుతో పాటు మరికొందరు నేతలు ఎవరికివారుగా సభ్యత్వ నమోదును సవాల్గా తీసుకుని పనిచేస్తున్నారని చెబుతున్నారు. తమ నియోజకవర్గాలతోపాటు తమ అనుచరుల ద్వారా ఎక్కువ సభ్యత్వం చేయించి పార్టీ పెద్దల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. సభ్యత్వ నమోదు పూర్తయ్యాక పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడం బీజేపీ ఆనవాయితీ ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షులను నియమిస్తారు. ఇప్పుడు కూడా ఎక్కువ సభ్యత్వాలను నమోదు చేయించి జాతీయ పార్టీ నేతలను ఆకట్టుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ నేతలు పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. ఈ నెల 9న ప్రారంభమైన సభ్యత్వ నమోదు.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా సాగుతోందంటున్నారు. అధిష్టానం ప్రత్యేక టార్గెట్లు పెట్టడంతో ఎవరు ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి కాబోయే బీజేపీ అధ్యక్షుడికి ముందుగానే కఠిన పరీక్ష పెట్టిందంటున్నారు. ప్రతి బూత్ స్థాయిలో 200 సభ్యత్వాలు నమోదు చేయడం కుదిరేపనేనా అని ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. ఐతే పార్టీకి 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు ఉండటం తోపాటు క్రమంగా బలోపేతమవుతున్నామనే భావనతో నేతలు దూసుకు పోతున్నారు. మొత్తానికి ఈపరీక్షలో ఎవరువిజయం సాధిస్తారనేది ఆసక్తి రేపుతోంది.

# 5 రాష్ట్రాల ఎన్నికల్లో 'ఓట్ ఫర్ ఓపీఎస్'

**- 26న యూపీఎస్, ఎన్పీఎస్కు వ్యతిరేకంగా ప్రదర్శనలు**
**- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ**

హైదరాబాద్: ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఓట్ ఫర్ ఓపీఎస్ కొనసాగుతుందని నేషనల్ మూవ్మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ అన్నారు. ఆ హామీ ఇచ్చే పార్టీలకే మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. ఆదివారం న్యూఢిల్లీలో సుర్జీత్ భవన్లో ఎన్ఎంఓపీఎస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ దేశంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో యుూపీఎస్, ఎన్పీఎస్కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించామని నిర్ణయించామని చెప్పారు.



ఎన్పీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ఎంఓపీఎస్ జాతీయ కన్వెన్షన్ను డిసెంబర్ 15న ఢిల్లీలో నిర్వహించాలని తీర్మానం చేశామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణల్లో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుంచి వసూలు చేసిన రూ.10.53 లక్షల కోట్ల పెన్షన్ నిధులు కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుందని అన్నారు. సంపద సృష్టించే వారు వృద్ధాప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేక పోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఓపీఎస్ అధ్యక్షులు విక బంధు, నాయకులు రామాంజనేయులు, కల్వల్ శ్రీకాంత్, నరేష్ గౌడ్, శాంతారం, దారివాల్, ప్రదీప్ కుమార్, మంజీత్ రానా తదితరులు పాల్గొన్నారు.

# సైంటిఫిక్ పేటెంట్ల ద్వారా దోపిడీ

**- సైన్స్ ధనవంతుల చేతిలో బానిస కావొద్దు**
**- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం**
**- మూఢ నమ్మకాలు జన జీవనానికి ప్రమాదం**
**- సైన్స్ నిరంతరం రియాల్టీని నేర్పుతుంది :ప్రొఫెసర్ నాగేశ్వర్రావు**
**- ముగిసిన జేవీవీ రాష్ట్ర ఐదో మహాసభలు**




సిటీ: సైంటిఫిక్ పేటెంట్ల ద్వారా దోపిడీ జరుగుతోందనీ, ఫార్మాస్యూటికల్ కంపెనీలు చాలా ఆకృత్యాలు చేస్తున్నాయని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రాలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక మహాసభ రెండో రోజున జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఎదుగుతున్న భారతదేశంలో సైన్స్ టెంపర్ లేకపోతే మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాలు అధికమవుతాయని తెలిపారు. మనిషి తన విజ్ఞానాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. అనవసరపు ఖర్చులతో చేసే పండుగలపై ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలనీ, విద్యార్థుల మైండ్లో ఇలాంటి వాటి గురించి ఆలోచనలను తీసుకురావాలన్నారు. అందరూ సైంటిఫిక్ టెంపర్ను అలవాటు చేసుకోవాలని తెలిపారు. పాజిటివ్ను పాజిటివ్గా.. నెగటివ్ను నెగటివ్గా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సైంటిఫిక్ బేసిన్తో పెరుగుతున్న ఆకృత్యాలను ప్రశ్నించాలన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని కంపెనీలకు వచ్చే లాభాల్లో 90 శాతం.. 1 శాతం వర్గాల జేబుల్లోకి వెళ్తుందన్నారు. సైన్స్ ధనికుల చేతిలో బందీ కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ పేరుతో ప్రజలకు లాభం చేసే పనులకు ఆటంకం కలిగించొద్దనీ, ప్రజల నమ్మకాన్ని హర్ట్ చేయొద్దని సూచించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**